నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మెదక్
ఆదివారం | 22 సెప్టెంబర్ 2024 | www.navatelangana.com

మాజీ సైనికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి



నవతెలంగాణ-రాయపోల్

మాజీ సైనికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని రిటైర్డ్ ఆర్మీ జవాన్ నీల చంద్రం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనిపించిన తల్లిదండ్రులను పుట్టి పెరిగిన ప్రాంతానికి దూరంగా ఉన్నటువంటి దేశ సరిహద్దు రక్షణలో భాగమై దేశాన్ని రక్షించి రిటైర్డ్ అయిన మాజీ సైనికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని సిద్దిపేట జిల్లా బీజేపీ ఆర్మీ సెల్ కన్వీనర్ రిటైర్డ్ ఆర్మీ జవాన్ నీల చంద్రం అన్నారు. గతంలో ఉన్న ప్రభుత్వం మాజీ సైనికులకి ఎలాంటి కొత్త సంక్షేమ పథకాలు తీసుకరాకపోగా ఉన్న పథకాలలో కోత విధించడం బాధాకరమన్నారు. గత ప్రభుత్వ లోపాలను ఎత్తిచూపి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి సర్కార్ అయిన మాజీ సైనికుల గురించి ఆలోచించి వారి సంక్షేమానికి పాటుపడాలని తెలిపారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వం ఎలాగైతే మాజీ సైనికుల సంక్షేమం కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేసిందో అలాగే తెలంగాణ రాష్ట్రంలో కూడా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, మాజీ సైనికుల రిజర్వేషన్ కోట ఐదు శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు.

ముత్యాల చందును పరామర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-జహీరాబాద్

అనారోగ్యంతో బాధపడుతూ జూబ్లీహిల్స్ అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మున్సిపల్ మాజీ చైర్మన్ లావణ్య భర్త ముత్యాల చందును ఎమ్మెల్యే మాణిక్‌రావు శని వారం పరామర్శించారు. అతడి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ప్రజలకు సేవ చేసే వారికి ఎల్లవేళలా అందరి ఆశీస్సులు ఉంటాయని.. భరోసా కల్పించారు.ఆయనతో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ తంజిం, సీనియర్ నాయకులు నామా రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

తప్పిపోయిన పిల్లాడిని తల్లిదండ్రులకు అప్పగింత

- తన తల్లి అనుకోని వేరే మహిళతో బస్సు దిగిన అబ్బాయి



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

ఆర్టీసీ బస్సులో తల్లిదండ్రుల వద్ద నుంచి తప్పిపోయిన పిల్లాడిని అతని తల్లిదండ్రులకు అప్పగించారు. సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ సిబ్బంది. కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ మల్లేశం గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం సిరిసిల్ల నుంచి సికింద్రాబా ద్ వెళ్లే ఆర్టీసీ బస్సులో ఉమా, పీటర్ దంపతులు తమ కోడుకు బెన్హర్ తో కలసి కలసి ప్రయాణం చేస్తుండగా, శనివారం మధ్యాహ్నం 3:30 గంటల సమయంలో సిద్దిపేట ఓల్డ్ బస్టాండ్ లో బస్సు ఆగిన సమయంలో పిల్లవాడు బస్సు దిగుతున్న మరో మహిళను తన తల్లిగా బావించి, ఆ మహిళ వెనుకే వెళ్లి కిందికి దిగిపోయాడు. అది చూసుకొని తల్లిదండ్రులు బస్సులో వెళ్లిపోగా, పిల్లవాడు ఆ మహిళ దగ్గర ఉండి ఏడ్వడంతో పక్కనే ఉన్న ఆటో డ్రైవర్ డయల్ 100 కు కాల్ చేసి, విషయం తెలువడంతో కంట్రోల్ రూమ్ సిబ్బంది అప్రమత్తమై వెంటనే ఆ మహిళ వద్ద ఉన్న టికెట్స్ ఆదారంగా, బస్సును కనుక్కోని, కుకునూరుపల్లి వద్ద బస్సు ను ఆపి, వారిని సిద్దిపేట ఓల్డ్ బస్టాండ్ వద్దకు రప్పించి అబ్బాయిని తల్లిదండ్రులకు అప్పగించినట్లు తెలిపారు. బాబును క్షేమంగా అప్పగించిన విషయం తెలుసుకొని సీపీ. డాక్టర్ బి. అనురాధ కంట్రోల్ రూమ్ సిబ్బందిని అభినందించారు. త్వరలో రివార్డ్ అందజేస్తామని తెలిపారు.

గజ్వేల్‌లో సింహం సంచరించడం లేదు



- ప్రజలు ఎవ్వరు బయపడవద్దు
- గజ్వేల్ సీఐ సైదా

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

గజ్వేల్‌లో సింహం సంచరిస్తున్నట్టు సోషల్ మీడియాలో వైరల్ చేయడం జరుగుతుందని అవి ఉట్టి పుకార్లనిగజ్వేల్ సీఐ బి. సైదా అన్నారు. శనివారం గజ్వేల్ సంగపూ ర్ రోడ్డులో ఉన్న నయరా పెట్రోల్ పంపు పరిసర ప్రాంతాలకు వెళ్లి పరిశీలించారు. ఈ సందర్బంగా సీఐ సైదా మాట్లాడుతూ ఎక్కడో సంచరించిన వీడియోను తీసుకొని గజ్వేల్ లో సంచరిస్తున్నట్లు తప్పుడు ప్రచారం జరుగుతుందన్నారు. ఇలాంటి వీడియోలు మీకు ఎవరైనా పంపిస్తే ఫార్వర్డ్ చేయవద్దని పేర్కొన్నారు. గజ్వేల్ పట్టణ ప్రజలకు,వాహనదారులకు గజ్వేల్ పట్టణ పరిసర ప్రాంతాల్లో ఎక్కడ ఎలాంటి సింహం, సంచరించడం లేదని స్పష్టం చేశారు. ఇలాంటి వార్తలు నమ్మవద్దని, వన్యప్రాణులు ఎక్కడ సంచరించిన దానికి సంబంధించిన అధికారులకు ఖచ్చితమైన సమాచారం ఉంటుందన్నారు. అలాంటి పరిస్థితి ఉంటే ముందుగా పోలీస్ శాఖ నుంచి అప్రమత్తం కావాల్సిందిగా సమాచారం వస్తుందన్నారు. అత్యాధునిక టెక్నాలజీ ఉన్న ప్రస్తుత కాలంలో వన్యప్రాణులు అంత ఈజీగా గ్రామాల్లో సంచరించే పరిస్థితి లేదన్నారు. గజ్వేల్ లో ఉన్నటువంటి సేమ్ పెట్రోల్ పంపు వేరే వద్ద ఉండడం, అక్కడ సింహం సంచరించినట్లు వీడియోలు విడుదల కావడంతో చాలామంది భయ భ్రాంతులకు గురవుతున్నారని పేర్కొన్నారు. గజ్వేల్ మండల పరిధిలో ఎక్కడ సిం హం సంచరింపులు జరగలేదని ఎవరు భయభ్రాంతులకు గురి కావద్దని కోరారు.

మైనర్లకు వాహనాలు ఇస్తే జైలుకే

- బండ్లు ఇస్తే వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తాం
- సీపీ. డాక్టర్ బి అనురాధ



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

మైనర్ డ్రైవింగ్ చేసే వారిపై, మైనర్లకు వాహనాలు ఇస్తున్న తల్లిదండ్రులపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని సీపీ. డాక్టర్ బి అనురాధ అన్నారు. ఈ ఏడాది జనవరి నుంచి ఈనెల 21 వరకు మైనర్ డ్రైవింగ్ చేసిన వారిపై 798 కేసులు నమోదు చేయ డం జరిగిందని తెలిపారు. శనివారం సీపీ మాట్లాడుతూ మైనర్ డ్రైవింగ్ వల్ల ఎంతోమంది పిల్లలు చనిపోవడం క్షతగాత్రులు కావడం జరుగుతుందన్నారు. మైనర్ డ్రైవింగ్, రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనల పై సిద్దిపేటలో ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, గజ్వేల్ లో ట్రాఫిక్ సీఐ మురళి తో పాటు ట్రాఫిక్ సిబ్బంది, స్కూల్లలో కాలేజీలలో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు, మైనర్ డ్రైవింగ్ వల్ల జరుగుతున్న రోడ్డు ప్రమాదాల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

సీపీని కలిసిన డీఎంహెచ్వో డాక్టర్. పుట్ల శ్రీనివాస్..

సిద్దిపేట నూతన డీఎంహెచ్వో డాక్టర్. పుట్ల శ్రీనివాస్ సీపీ ఆఫీస్ లో డాక్టర్ బి. అనురాధ ను మర్యాదపూర్వకంగా కలసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా సీపీ ప్రజలకు అందుతున్న ప్రభుత్వ వైద్య సేవల గురించి డీఎంహెచ్వో ను అడిగి తెలుసుకున్నారు.


ముదిరాజ్‌లను బహిష్కరించిన గ్రామస్తులు



నవతెలంగాణ-నార్సింగి

నేటి ఆధునిక యుగంలో కూడా సాంఘిక బహిష్కరణ లాంటివి జరుగుతూ ఉండడం విస్మయాన్ని కలిగిస్తుంది. గ్రామస్తులు అందరూ కలిసి ముదిరాజ్ కులస్తులను సాంఘిక బహిష్కరించిన సంఘటనల మండల పరిధిలోని వల్లూ రు గ్రామంలో జరిగింది. ఈ విషయమై శనివారం గ్రామ పెద్దమ్మ ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కుల నాయకులు మాట్లాడారు. ఈ సందర్బంగా ముదిరాజ్ మత్స్యశాఖ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేష్, గ్రామ ఫిషర్మెన్ సొసైటీ అధ్యక్షుడు మహేష్, కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ గత ఇరవై రోజుల నుంచి గ్రామంలోని అన్ని కులాల వారు కలిసి కట్టుగా తమను సాంఘిక బహిష్కరణ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని కులాల వారికి కులవృత్తుల ఉండగా, ముదిరాజ్ కులస్తులకు గత ప్రభుత్వం చెరువులు, మత్స్య సంపద పై హక్కులు కలిపించిందని, 1964 మత్స్య శాఖ చట్టం ప్రకారం గ్రామంలో సొసైటీ ని ఏర్పాటు చేసుకుని అనుమతులు పొందామని తెలిపారు. ఈ విషయం గిట్టని గ్రామస్తులు తమకు కూడా చెరువులలో, మత్స్య సంపద లో వాటా ఇవ్వాలని డిమాండ్ చేయగా తాము అందుకు నిరాకరించడం తో అందరూ కలిసికట్టుగా తమ కులస్తులకు సాంఘిక బహిష్కరణ చేశారని వాపోయారు. తాము చట్ట ప్రకారంగా హక్కులు కలిగి ఉన్నా తమను బహిష్కరించడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. ప్రతి కులం వారు తమకు సహాయ నిరాకరణ చేస్తూ తమకు సంబంధించిన ఎలాంటి పనులు నిర్వర్తించడం లేదని, కనీసం తమతో మాట్లాడినా వారిని సైతం బహిష్కరిస్తామని బెదిరిస్తున్నారని తమ గోడును వెళ్ల బోసుకున్నారు. బహిష్కరణ విషయమై గతం లో మెదక్ జిల్లా మత్స్యశాఖ డీఎఫ్ఓ, జిల్లా కలెక్టర్, తహీల్దర్, పోలీసులకు, ఫిర్యాదు చేశామని తెలిపారు. శనివారం అదనపు కలెక్టర్ ఇరువర్గాలకు పిలిచి చర్చలు జరిపారని, కానీ సమా వేశంలో తమకు న్యాయం జరగలేదని బాధను వ్యక్తం చేశారు. చట్ట ప్రకారం చెరు వుల పై గ్రామస్థులకు, గ్రామ పంచాయితీలకు ఎలాంటి అధికా రాలు ఉండవని, నాయకులు ఇతరులు ఎవరైనా జోక్యం చేసుకుంటే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు ఇకనైనా తమకు సరైన న్యాయం చేయాలని, బహిష్కరణ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఎల్లబోయిన నర్సింలు, ప్రధాన కార్యదర్శి గణేష్, ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, గ్రామ ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు 20 మేకలు మృత్యువాత



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

పిడుగుపాటుకు గురై 20 మేకలు మృత్యువాత పడ్డాయి. ఈ ఘటన నిజాంపేట మండల పరిధిలోని నగధర్ గ్రామంలో శనివారం జరిగింది. బాధితుడు దుద్యాల మాణిక్యం తెలిపిన వివరాల ప్రకారం.. రోజు మాదిరిగానే శనివారం రోజున మేతకోసం మేకలను తీసుకెళ్లాడు. వర్షం పడుతుండడంతో చెట్టుకింద మేకలను ఆపగా .. ఒక్కసారిగా పిడుగు పడింది. దాంతో 20 మేకలు మృత్యువాత పడ్డాయి. జీవనాధారంగా ఉన్న మేకల మృత్యువాతతో రోడ్డున పడాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశాడు.

త్వరలో.. ఇందిరమ్మ ఇళ్లు..

- నియోజకవర్గానికి 3500 ఇళ్లు
- మూడు జిల్లాల్లో 11 నియోజకవర్గాలు...
- తొలి దశలో 38500 ఇళ్లు మంజూరు
- ప్రజా పాలనలో 753668 దరఖాస్తుల స్వీకరణ
- అర్హులైన పేదల్లో ఇంటి స్థలమున్న వాళ్లకు మొదట
- తర్వాతనే స్థలంలేని పేదలకు ఛాన్స్
- ఆధార్, రేషన్‌కార్డు తప్పని ఉండేనే అర్హులు
- ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రత్యేక యాప్



పేదలకు ఇళ్ల నిర్మాణానికి రూ. 5 లక్షలు.అర్హులు వీరే

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిది

ఇందిరమ్మ ఇళ్ల పథకానికి రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే శ్రీకారం చుట్టనుందని తెలుస్తోంది. ఇప్పటికే ప్రభుత్వం నుంచి అటువంటి ప్రకటనలు వస్తున్నాయి. అయితే పథకాన్ని అమలు చేసేందుకు కొన్ని మార్గదర్శకాలను రూపొందిస్తున్నారు. ముందుగా ఇంటి స్థలం ఉన్న పేదలైన అర్హులకు తొలి దశలో ఇళ్లు మంజూరు చేయనున్నారు. తర్వాత ఇంటి స్థలంలేని పేదలకు స్థలం, ఇంటిని మంజూరు చేస్తారంటున్నారు. తొలి దశలో పథకాన్ని అమలు చేసేందుకు ప్రత్యేకమైన యాప్‌ను కూడా రూపొందిస్తున్నారు. అయితే ప్రభుత్వం నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులకు ప్రభుత్వం మంజూరు చేయనున్న ఇళ్ల సంఖ్యకు పొంతన ఉండట్లేదు. తొలి దశలో ఎంత మంది అర్హుల్ని గుర్తించి ఇళ్లు మంజూరు చేయాలనే విషయంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

ప్రజా పాలనలో 753668 దరఖాస్తులు..

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రజా పాలన పేరిట కార్యక్రమాన్ని నిర్వహించింది. ప్రజల వద్దకే అధికారుల్ని పంపి గ్రామ సభలు నిర్వహించింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీల్లో పేర్కొన్న 11 రకాల పథకాల కోసం ప్రజల నుంచి దరఖా స్తుల్ని స్వీకరించింది. అట్టి

ప్రజాపాలనలో దరఖాస్తులు

జిల్లా	దరఖాస్తులు
సంగారెడ్డి	324558
మెదక్	193096
సిద్దిపేట	236014
మొత్తం	753668

దరఖాస్తుల్లోని వివరాల్ని ప్రత్యేక వెబ్‌సైట్‌లో నమోదు చేశారు. అందులో ఇందిరమ్మ ఇళ్ల కోసం ఇళ్లులేని పేదలు పెద్ద ఎత్తున దరఖాస్తులు చేశారు. సంగారెడ్డి జిల్లాలో పెద్ద ఎత్తున ఇళ్లులేని పేదలున్నారు. ఈ జిల్లా నుంచి 324558 కుటుంబాల నుంచి ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేశారు. మెదక్ జిల్లా నుంచి 193096 దరఖాస్తులు, సిద్దిపేట జిల్లా నుంచి 236014 దరఖాస్తులు వచ్చాయి. మూడు జిల్లాల్లో కలిపి 753668 కుటుంబాలు ఇళ్ల కోసం దరఖాస్తు చేశారు. సంగారెడ్డి, పటాన్‌చెరు, జహీరాబాద్ వంటి నియోజకవ ర్గాల్లో ఏళ్ల తరబడిగా ఇక్కడ స్థిరపడిన పేదలు సొంతఇళ్లులేక ఇబ్బ ందులు పడుతున్నారు. గత ప్రభుత్వంలో మంజూరైన డబు ల్ బెడ్ రూం ఇళ్ల కేటాయింపు విషయంలోనూ అర్హులైన నిరుపేదలకు అవకాశం దక్కలేదు. దీంతో అత్యధికంగా సం గారెడ్డి జిల్లా నుంచి ఇళ్ల కోసం అత్యధికంగా దరఖాస్తులు వచ్చాయి.

నియోజవకర్గానికి 3500 ఇళ్లు

రాష్ట్రంలో దశల వారిగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. అయితే తొలి దశలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 3500 ఇళ్లను మంజూరు చేయనున్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి మెదక్ జిల్లాల్లో పది అసెంబ్లీ నియోకజవర్గాలతో పాటు హుస్నాబాద్‌లోని కొన్నిమండలాలు, జనగాం నియోజకవర్గంలోని నాలుగు మండలాలు కూడా సిద్దిపేట జిల్లా పరిధిలోనే ఉన్నాయి. దీంతో 11 నియోజవకర్గాలుగా బావించినా ఉమ్మడి మెదక్ జిల్లాకు 38500 ఇందిరమ్మ ఇళ్లు కేటాయించే అవకాశముంది. జిల్లా నుంచి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా దామోదర్ రాజనర్సింహ్మ ఉన్నారు. అదే విధంగా జిల్లా ఇంచార్జి మంత్రిగా కొండా సురేఖ ఇద్దరు మంత్రులు కలిసి అదనంగా కొన్ని ఇళ్లు కేటాయించే అవకాశముంది. దీంతో 40 వేల ఇళ్ల వరకు మంజూరు చేసే అవకాశముందని కాంగ్రెస్ నాయకులు పేర్కొంటున్నారు. స్థానిక ఎమ్మెల్యేలే ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో క్రియాశీలకంగా నిర్ణయం తీసుకునే అవకాశముందని చెబుతున్నారు. అదే జరిగితే ఉమ్మడి మెదక్ జిల్లాలో ఆరుగురు ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ కీలన నాయకులుగా ఉన్నారు. అక్కడ కాంగ్రెస్ ఇంచార్జీల ద్వారా పథకాన్ని పర్యవేక్షించే అవకాశముంటది. అయితే అక్కడ స్థానిక ఎమ్మెల్యేకు కేటాయించే ఇళ్లతో పాటు అదనంగా మంత్రుల కోటా కింద అదనంగా కాంగ్రెస్ నాయకులు కొన్ని ఇళ్లను ప్రతిపాదించే వీలుంటదనే చర్చ కూడా ఉంది.

ప్రత్యేక యాప్..

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పథకం అమలు కోసం ప్రత్యేకమైన యాప్‌ను రూపొందించే అవకాశముంది. ఇప్పటికే ఆ దిశగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఒక్కో లబ్ధిదారుడికి ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు, దళిత లబ్ధిదారులైతే అదనంగా లక్ష ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఎంపికైన లబ్ధిదారులు ఇంటి నిర్మాణం చేసుకునేందుకు దశల వారిగా పేమెంట్స్ చెల్లిస్తారు. అందు కోసం ప్రత్యేకమైన యాప్‌ను రూపొందించి లబ్ధిదారుడి పూర్తి వివరాలు, ఇంటి నిర్మాణ పనులు ఏ దశలో ఉన్నాయనేది యాప్‌లో పొందుపర్చుతారు. ఆ పద్దతి ప్రకారం లబ్ధిదారుడికి బునాది లెవల్లో కొంత, స్లాబ్ లెవల్లో కొంత పూర్తి నిర్మాణం అయ్యాక చివరి పేమెంట్స్ చెల్లించే అవకాశముంది.గతంలో హౌసింగ్ శాఖ ఉండేది. ప్రస్తుతం ఆ శాఖలేదు. గతంలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణ పనుల పర్యవేక్షణ కోసం కొంత మంది అధికారులు పర్యవేక్షణ చేశారు. ఆర్ అండ్ బీ, ఇతర శాఖల నుంచి ఇందిరమ్మ పథకం పనుల్ని పర్యవేక్షించనున్నారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసే విషయంలో లబ్ధిదారులు ఇళ్లు కల్గి ఉండకూడదని, సొంత స్థలం ఉండాలని చెబుతున్నారు. అదే విధంగా రేషన్‌కార్డు, ఆధా ర్‌కార్డు తప్పని సరిగా ఉండాలని కూడా నిబంధన పెట్టనున్నారు.

అన్నదాతకు అండగా బీఆర్ఎస్ రైతు ధర్నా

- ఈ నెల 27 న నంగునూరు వేదికగా బీఆర్ఎస్ పోరాటం
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు

నవతెలంగాణ-నంగునూరు, సిద్దిపేట

రుణమాఫీ, రైతు బంధు, పంటలకు బోనస్ ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ, ప్రభుత్వాన్ని నిలదీస్తూ అన్నదాతకు అండగా బీఆర్ఎస్ రైతు ధర్నా నిర్వహించనున్నట్లు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు శనివారం ప్రకటించారు. సన్నాహక ఏర్పాట్ల గురించి రైతులు, పార్టీ నాయకులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ.. రుణమాఫీ కాక జిల్లాలో ఎంతో మంది రైతులు ఆందోళన చెందుతున్నారని వారికి అండగ నిలవాల్సిన అవసరం ఉందని ముక్తకంఠంతో అభిప్రాయ పడ్డారు. ఈ సందర్బంగా హరీశ్ రావు మాట్లాడుతూ రైతులకు కాంగ్రెస్ పార్టీ తీవ్ర అన్యాయం చేసిందని మండిపడ్డారు. అధికారంలోకి రాగానే రూ. 2 లక్షల ఋణాన్ని ఏకకాలంలో మాఫీ చేస్తామని మాట తప్పిందన్నారు. తూతూ మంత్రంగా రుణమాఫీ చేసి మొత్తం చేసినట్లు డబ్బా కొట్టుకుంటుందన్నారు. రైతుల నెత్తిన వడ్డీ మోపి మంరింత అప్పుల పాలు చేస్తున్నారన్నారు. 31 రకాల కొర్రీలు పెట్టి లబ్దిదారుల సంఖ్యలో కోతలు విధించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఋణమాఫీ విషయంలో సీఎం ఒక మాట, మంత్రి ఒక మాట మాట్లాడుతున్నారని, ఈ వ్యాఖ్యలు రైతులను మరింత ఆందోళనకు గురి చేస్తున్నాయన్నారు. రైతు భరోసా అని చెప్పి వానాకాలం ముగుస్తున్నా దిక్కు లేదన్నారు. పంట పెట్టుబడి సాయం అందక రైతులు కొత్త అప్పులు చేయాల్సిన దుస్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిందన్నరు. కేసీఆర్ సీఎంగా ఉన్నపుడు ఇప్పటికే రైతు బంధు ఇచ్చి పంటకు భరోసానిచ్చారని గుర్తు చేశారు. రైతులకు బోనస్ ను ఒక బోగస్ చేసిందన్నారు. అన్ని పంటలకు బోనస్ ఇస్తాని ఎన్నికల్లో హామీ లు ఇచ్చి ఇప్పుడు సన్నాలకు మాత్రమే అని చేతులు దులుపేసుకుందన్నారు. రుణమాఫీ చెయ్యక, రైతు బంధు ఇవ్వక, బోనస్ అందించక రైతుల పాలిట కాంగ్రెస్ కర్కశంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. రైతుల పట్ల అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలను దుయ్యబట్టేందుకు ఈ నెల 27 శుక్రవారం నంగునూరు మండల కేంద్రం లో ఉదయం 10 గంటలకు రైతు ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు, రైతు కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నంగునూరులో చేస్తున్న నిరసన సెగ ప్రభుత్వానికి తగలాలన్నారు. రైతులు ఆందోళన చెందవద్దని, బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, రుణమాఫీ, రైతు బంధు, పంటలకు బోనస్ ఇప్పించే వరకు ప్రభుత్వంపై నిర్విరామ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.

పెద్ద ఎత్తున కదలి రావాలని పిలుపునిచ్చిన మాజీ మంత్రి హరీశ్‌రావు..

రైతుల సమస్యలపై పోరాటం చేసేందుకు సిద్దిపేట జిల్లా నంగునూరు వేదిక కానుంది. రుణమాఫీ, రైతు బంధు, పంటలకు బోనస్ ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ, ప్రభుత్వాన్ని నిలదీస్తూ రైతు ధర్నా నిర్వహించనున్నట్లు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు శనివారం ప్రకటించారు. సన్నాహక ఏర్పాట్ల గురించి రైతులు, పార్టీ నాయకులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ రుణమాఫీ కాక జిల్లాలో ఎంతో మంది రైతులు ఆందోళన చెందుతున్నారని, వారికి అండగ నిలవాల్సిన అవసరం ఉందని ముక్తకంఠంతో అభిప్రాయ పడ్డారు. ఈ సందర్బంగా హరీశ్ రావు మాట్లాడుతూ రైతులకు కాంగ్రెస్ పార్టీ తీవ్ర అన్యాయం చేసిందని మండిపడ్డారు. అధికారంలోకి రాగానే రూ. 2 లక్షల ఋణాన్ని ఏకకాలంలో మాఫీ చేస్తామని మాట తప్పిందన్నారు. తూతూ మంత్రంగా రుణమాఫీ చేసి మొత్తం చేసినట్లు డబ్బా కొట్టుకుంటుందన్నారు. రైతుల నెత్తిన వడ్డీ మోపి మంరింత అప్పుల పాలు చేస్తున్నారన్నారు. 31 రకాల కొర్రీలు పెట్టి లబ్దిదారుల సంఖ్యలో కోతలు విధించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఋణమాఫీ విషయంలో సీఎం ఒక మాట, మంత్రి ఒక మాట మాట్లాడుతున్నారని, ఈ వ్యాఖ్యలు రైతులను మరింత ఆందోళనకు గురి చేస్తున్నాయన్నారు. రైతు భరోసా అని చెప్పి వానాకాలం ముగుస్తున్నా దిక్కు లేదన్నారు. పంట పెట్టుబడి సాయం అందక రైతులు కొత్త అప్పులు చేయాల్సిన దుస్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిందన్నరు.



కెసిఆర్ సీఎంగా ఉన్నపుడు ఇప్పటికే రైతు బంధు ఇచ్చి పంటకు భరోసానిచ్చారని గుర్తు చేశారు. రైతులకు బోనస్ ను ఒక బోగస్ చేసిందన్నారు. అన్ని పంటలకు బోనస్ ఇస్తాని ఎన్నికల్లో హామీ లు ఇచ్చి ఇప్పుడు సన్నాలకు మాత్రమే అని చేతులు దులుపుకుందన్నారు. రుణమాఫీ చెయ్యక, రైతు బంధు ఇవ్వక, బోనస్ అందించక రైతుల పాలిట కాంగ్రెస్ కర్కశంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. రైతుల పట్ల అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలను దుయ్యబట్టేందుకు ఈ నెల 27న నంగునూరు మండల కేంద్రం లో ఉదయం 10 గంటలకు రైతు ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు, రైతు కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నంగునూరులో చేస్తున్న నిరసన సెగ ప్రభుత్వానికి తగలాలన్నారు. రైతులు ఆందోళన చెందవద్దని, బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, రుణమాఫీ, రైతు బంధు, పంటలకు బోనస్ ఇప్పించే వరకు ప్రభుత్వంపై నిర్విరామ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.

మహిళ రక్షణకు ఉన్న చట్టాలు పకడ్బందీగా అమలు చేయాలి

- రాష్ట్రంలో విద్యార్థినీల విద్యపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి
- మహిళలు చదువుల్లో ఎదగాలి
- కొమురవెల్లిలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర విద్యార్థినీల శిక్షణా తరగతులు
- ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు

నవతెలంగాణ-కొమురవెల్లి

మహిళ రక్షణకు ఉన్న చట్టాలు పకడ్బందీగా అమలు చేయాలని, సమాజంలో మహిళలు వివక్షకు గురైతున్నారని, సమాజం అభివృద్ధి కావాలంటే మహిళ చదువు అభివృద్ధి అయితేనే సమూలంగా సమాజాభివృధి చెందుతుందని, పాలకులు మహిళ విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు తెలిపారు. శనివారం సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర విద్యార్థీనీల శిక్షణా తరగతులు ప్రారంభం అయ్యాయి. ప్రారంభ సూచికంగా ఎస్ఎఫ్ఐ లక్ష్యాలైన "స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం" జెండాను రాష్ట్ర విద్యార్థీల కన్వీనర్ ఎం.పూజ ఆవిష్కరించారు. అమరవీరుల చిత్రపటానికి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.రజనీకాంత్, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.మమత, సిద్దిపేట జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్, పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. అనంతరం ఈ కాలంలో అమరులైన అమరవీరులకు రాష్ట్ర గర్ల్స్ కో-కన్వీనర్ ఎం.మమత సంతాప తీర్మాణాని ప్రవేశ పెట్టారు. అనంతరం రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ ఎం.పూజ అధ్యక్షత జరిగిన ప్రారంభ సభలో రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు మాట్లడుతూ రాష్ట్రంలో మహిళ విద్యను అభివృద్ధి చేయాలని, దానికోసం ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళా యూనివర్శిటీకి నిధులు ఇచ్చి రాష్ట్రంలో బాలికలవిద్యను అభివృద్ధి చేయాలన్నారు. దేశంలో ఎన్ని చట్టాలు ఉన్నా మహిళలు, విద్యార్థీనీలపై దాడులు ఆగడం లేదన్నారు. నిర్భయ చట్టం వచ్చినా క్రూరమైన దాడులు జరుగుతున్నాయన్నారు. మహిళలు రక్షణకు కోసం కఠినమైన చట్టాలు అమలు చేయాలని అన్నారు.

సైంటిఫిక్ టెంపర్‌తో బీజేపీ విధానాలపై విద్యార్థీనీలు పోరాడాలి

"వైజ్ఞానిక ఆలోచన" అనే క్లాసును విజ్ఞాన దర్శిని రాష్ట్ర కన్వీనర్ టి.రమేష్ భోధించారు. బీజేపీ నేడు మనువాద సిద్ధాంతాన్ని అమలు చేస్తూ మహిళలను రెండవ తరగతి పౌరులుగా చూస్తోందని, ఉన్నత విద్యకు దూరం చేసేందుకు ఎన్ ఈ పి తీసుకుని వస్తుందని ,మళ్ళీ మూఢనమ్మకాలు తీసుకుని వస్తుందని. విద్యలో వాస్తు శాస్త్రం, జోతిష్యశాస్త్రం, లాంటివి తీసుకుని వచ్చే కుట్ర చేస్తోందని దీనికోసం విద్యార్థులు సైంటిఫిక్ టెంపర్ తో పని చేయాలని కోరారు. అనంతరం మహిళా సాధికారత అనే అంశంపై రాష్ట్ర గర్ల్స్ కో-కన్వీనర్ ఎం.మమత భోధించగ మహిళలు చట్టాలు- అవగాహన" అనే అంశంపై రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ ఎం.పూజ భోధించారు. ఈ శిక్షణా తరగతుల్లో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.రజనీకాంత్, రాష్ట్ర గర్ల్స్ కో-కన్వీనర్స్ రమ్య, దీపికా, రాష్ట్ర గర్ల్స్ నాయకులు,ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ,చాపిలె సాయి కృష్ణ, ఆకారపు నరేష్, లెనిన్, యార ప్రశాంత్, సిద్దిపేట జిల్లా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



-విజ్ఞాన దర్శిని రాష్ట్ర కన్వీనర్ టి.రమేష్.

దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మాణం అవుతుంది

- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య
- సారు మా సమస్యలను పరిష్కరించండి.
- మౌలిక వసతులు లేక ఇబ్బంది పడుతున్నాం.
- ఏంజేపీ గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య.
- విద్యార్థుల సమస్యలను ప్రభుత్వానికి నివేదిస్తా.

నవతెలంగాణ-రాయపోల్

దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మాణం అవుతుందని, గురుకులల్లో చదివిన విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్, ఇంజనీర్, లాయర్ ఉపాధ్యాయులు అలాంటి ఉన్నతమైన ఉద్యోగాలు సాధిస్తారని అలాంటివారిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు మీ జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య అన్నారు. శనివారం దౌల్తాబాద్ మండలం లింగరాజు పల్లి మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల కళాశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్బంగా వివిధ ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చి చదువుకుంటున్న విద్యార్థులు వారి సమస్యలను బక్కి వెంకటయ్యకు వివరించారు. గురుకుల పాఠశాలలో కనీస వసతులు లేకపోవడంతో తాము నిత్యం అనేక ఇబ్బందులు పడుతూ చదువుకుంటున్నామని, కనీసం తాము నిద్రిస్తున్న భవనాలు కూడా ఎప్పుడూ కూలుతాయో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. చీకటి పడితే తమకు దోమలతో ఇబ్బందిగా ఉందని తమ సమస్యలను ఎవరికి చెప్పిన పట్టించుకోవడంలేదని విద్యార్థులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. తమకు ఆటపాటలు కరువైపోయాయని కనీసం సాయంత్రం పూట చదువుకోడానికి లైబ్రరీ కూడా లేదని వారు విన్నవించారు. విద్యుత్ సమస్య వల్ల తాము గంటల తరబడి అంధాకారంలో ఉంటున్నామని వారి బాధను వెలిబుచ్చారు. డైనింగ్ హాల్ కూడా పెచ్చులు ఊడిపోయి ఎప్పుడూ కూలుతుందో తెలియని పరిస్థితి నెలకొందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య ముందుగా గురుకుల పాఠశాల సిబ్బంది ఆధ్యాపకులతో సమీక్ష నిర్వహించారు. అందులో సీసీ రోడ్లు, డైనింగ్ హాల్ నూతన భవనం,విద్యార్థులకు నివసించే ప్రత్యేక భవనం నిర్మించాలని ప్రస్తుతం విద్యుత్ సమస్య తీవ్రంగా ఉందని తదితర సమస్యలను వారితో అడిగి తెలుసుకున్నారు. అనంతరం బక్కి వెంకటయ్య మాట్లాడుతూ లింగరాజు పల్లి ఎంజెపి గురుకుల పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు వారికి కావలసిన మౌలిక సదుపాయాలను కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు తాము కట్టుబడి ఉన్నామని ఈ సందర్బంగా ప్రధానోపాధ్యాయురాలు స్వప్నను ఆదేశిస్తూ తక్షణమే డైనింగ్ హాల్, విద్యార్థులు నివసించే వసతి గృహం, సీసీ రోడ్లు, కళాశాల నూతన భవనం తదితర అంశాలపై సంబంధిత శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి పూర్తి నివేదికను తనకు అందిస్తే వెంటనే సీఎం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని బక్కి వెంకటయ్య హామీ ఇచ్చారు. గత 35 ఏళ్ల క్రితం తెలంగాణలోని లింగరాజు పల్లి గురుకుల పాఠశాల నాలుగో స్థానంలో ఉండేదని ఆయన గుర్తు చేశారు. అంత చరిత్ర కలిగిన గురుకుల పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చేందుకు తమ వంతు





సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం ఆయన స్వయంగా తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో మాట్లాడుతూ విద్య, మౌలిక సదుపాయాలు, లైబ్రరీ తదితర అంశాలు ఆయన దృష్టికి తేగా వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంజెపి ప్రధానోపాధ్యాయురాలు స్వప్న, బీఆర్ఎస్ దౌల్తాబాద్ మండల అధ్యక్షులు సయ్యద్ రహీముద్దీన్, నియోజకవర్గ బీసీ సమన్వయ కర్త రణం శ్రీనివాస్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ అల్లి శేఖర్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు బండారు దేవేందర్, సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షులు పూజిత వెంకట్ రెడ్డి, గొడుగుపల్లి మాజీ సర్పంచ్ శివకుమార్, కనకరాజు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు డప్పు శివరాజ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మనుగడ తెలుగు దినపత్రిక
సంగారెడ్డి
2
ఆదివారం | 22 సెప్టెంబర్ 2024 | www.navatelangana.com

ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

నవతెలంగాణ-రామచంద్రాపురం



మెంబర్ ఆఫ్ పార్లమెంట్ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు ప్రసాదరావును బీహెచ్ఈఎల్ ఎస్సీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేందర్, ప్రధాన కార్యదర్శి దేవా అర్జున్ శనివారం ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీహెచ్ఈఎల్ సమస్యలు ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు ఎలాంటి సమస్యలు తలెత్తినా, అలాంటి పరిష్కారం కానీ సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ అసోసియేషన్ అధ్యక్షుడు మనోజ్ కుమార్, మాజీ ఎస్టీ అసోసియేషన్ అధ్యక్షుడు బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ

నవతెలంగాణ-పటాన్‌చెరు



స్వాతంత్ర సమరయోధుడు, తొలి, మలి దశ తెలంగాణ ఉద్యమకారుడు, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పురస్కరించుకుని పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని బస్టాండ్ ప్రాంగణంలో గల ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహానికి శనివారం పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలకు కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు నరసింహారెడ్డి నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వంగరి అశోక్, కంకర సీనయ్య తదితరులు పాల్గొన్నారు.

'ఎల్ఆర్ఎస్' విచారణ పేరుతో దోపిడీ..

- ఫీజు అంటూ రెండు రూ.2 నుంచి 3 వేల వరకు వసూలు?

నవతెలంగాణ-జహీరాబాద్

ఎల్ఆర్ఎస్ కింద భూములను రెగ్యులర్ చేయడానికి 2020లో అప్పటి ప్రభుత్వం 2432 దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా స్వీకరించిన విషయం విధితమే. ఎవరైనా ఎన్‌ఏ లేని, ప్రభుత్వ భూముల్లో నిర్మించుకున్న గృహాలను రెగ్యులర్ చేయాలని.. అందుకు వారి వద్ద నుంచి రుసుము వసూలు చేయాలని గత ప్రభుత్వం నిర్ణయించింది అయితే నాడు ప్రతి పక్షంలో ఉన్న ప్రస్తుత అధికార పార్టీ ఎల్ఆర్ఎస్‌లో చాలా మంది బీద ప్రజలు ఉన్నారని.. కనుక వారి వద్ద ఏ విధమైన రుసుము వసూలు చేయకుండా ఇండ్లను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. తమ ఎన్నికల మేనిఫెస్టోలో సైతం ఎల్ఆర్ఎస్‌కు డబ్బులు వసూలు చేయబోమని ప్రకటించింది.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 2020లో ఎల్ఆర్ఎస్ కోసం వచ్చిన దరఖాస్తులన్నిటిపై పున: విచారణ ప్రారంభించింది. ఈ విచారణలో ఏ విధమైన అవినీతి జరగకూడదనే లక్ష్యంతో రెవెన్యూ ,ఇరిగేషన్, పంచాయతీ కార్యదర్శి అధికారులతో కూడిన బృందం ఏర్పాటు చేశారు. వారు ఎల్ఆర్ఎస్ దరఖాస్తు చేసుకున్న యజమాని వద్దకు వెళ్లి అక్కడ ప్లాటు ఉందా లేదా గమనించాలి. అనంతరం ఆ ప్లాటు చెరువులో లేదా నిషేధిత భూముల్లో ఉందా అనేది పరిశీలిస్తారు. అనంతరం ఆ ప్లాట్‌ను రెగ్యులర్ చేయాలని



దానికి సంబంధించి ప్రత్యేక యాప్‌ను సైతం ప్రస్తుత ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కాగా ఇదే అదునుగా భావించిన విచారణ బృందం ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులను పిలిపించి.. ప్లాట్లు చూపించాలని, దరఖాస్తు చేసిన రిజిస్ట్రేషన్ కాగితాల జిరాక్స్ కాపీలను తీసుకొని ప్రస్తుతం రూ.3000 ఫీజు చెల్లించాలని.. మళ్లీ తర్వాత ఫీజు చెల్లించాల్సి ఉంటు ందని చెబుతూ బలవంతంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. తీసుకున్న డబ్బులకు రిసిప్ట్ కూడా ఇవ్వకపోవడంతో దరఖాస్తుదారులు లబోదిబోమ ంటూ అధికారుల వద్దకు పరుగులు తీస్తున్నారు. జహీరాబాద్ మండలంలో 2020లో 2432 దరఖాస్తులు ఎల్ఆర్ఎస్ కోసం ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ప్రస్తుతం జహీరాబాద్ చుట్టుపక్కల ఉన్న అల్గోల్, డిడిగి,కొత్తూర్ గ్రామాలతో పాటు మరికొన్ని గ్రామాల్లో విచారణ ప్రారంభించి ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారుల వద్ద డబ్బులు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు ముమ్మరంగా ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు సదరు బృందాలపై విచారణ జరిపించి డబ్బులు తీసుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకుని.. డబ్బులను తిరిగి ఇప్పించాలని దరఖాస్తుదారులు కోరుతున్నారు. జహీరాబాద్ మండలంలో భూముల ధరలు పెరగడంతో అసైన్ భూములను సైతం ప్లాట్లుగా మార్చి విక్రయించిన వెంచర్లు ఉన్నాయి.

డబ్బులు డిమాండ్ చేయలేదు..

తాము ఎవరి దగ్గర డబ్బులు వసూలు చేయలేదని.. సంతోషంగా ఇస్తే తీసుకున్నామని పంచాయతీ కార్యదర్శి వసంత చెప్పడం గమనార్హం.

ఒక్క రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదు..

ఈ విషయమై జహీరాబాద్ ఎంపీడీవో వెంకటరెడ్డి తాసిల్దార్ రమేష్ లను వివరణ కోరగా ఎల్ఆర్ఎస్ విచారణ ప్రారంభించిన మాట వాస్తవమే అన్నారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన సిబ్బంది ఆ భూమి రెవెన్యూ రికార్డుల్లో నిషేధిత భూముల్లో ఉందా.. ఎలా ఉందో చూసి ఓకే చేయాలి. ఇరిగేషన్ శాఖకు సంబంధించిన అధికారులు చెరువుల భూముల కుంటలను గుర్తించాల్సి ఉంటుంది. పూర్తి వివరాలను ఆన్లైన్ ద్వారా యాప్లో అప్లోడ్ చేయాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శిలది. ఇందుకోసం ఎవరికీ కూడా ఒక్క రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదని ఇరువురు అధికారులు తెలిపారు. ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

జిల్లా జైలులో ప్రధాన న్యాయమూర్తి ఆకస్మిక తనిఖీలు



నవతెలంగాణ-కంది

జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవానిచంద్ర మండల కేంద్రంలోని సెంట్రల్ జైల్‌ను శనివారం అకస్మాత్తుగా తనిఖీ చేశారు. సెంట్రల్ జైలులో ఉన్న బరాక్, వంట గది, బాత్రూం, జైలు ఆవరణ మొత్తం తిరిగి పరిశీలించారు. ఖైదీలను జైలులో ఉన్న సదుపాయాలను భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు. వారికీ కావాల్సిన అవసరాలను సదుపాయాలను అన్ని అందేలా చూడాలన్నారు. ఖైదీలతో వారికీ సమయానికి బెయిల్, ములాఖత్ అందుతున్నాయా అని ఆరా తీశారు. కేసులు త్వరితగిన పరిష్కారించేలా న్యాయవాదులు లేని వారికీ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థకి అర్జీ పెట్టుకున్నట్లైతే ఉచిత న్యాయ సేవలు పొందేందుకు న్యాయవాదిని నియమిస్తామని ఖైదీలకు తెలియపరిచారు. వారితోపాటు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి బి.రమేష్ ,జైలు సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మయ్య మృతికి మంత్రి దామోదర్ సంతాపం

నవతెలంగాణ-జోగిపేట

ఆందోల్ మండలం తాలెల్మ గ్రామ పంచాయతీలో మల్టీపర్పస్ కార్మికుడిగా పనిచేస్తున్న మన్నే లక్ష్మయ్య కరెంట్ షాక్‌తో అకాల మృతి చెందిన విషయం విధితమే. ఈ ఘటనపై రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ స్పందిస్తూ.. మృతుని కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు. ప్రభుత్వం తరపున వారి కుటుంబాన్ని ఆదుకుంటామన్నారు.

మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్‌కు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



నారాయణఖేడ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ సువర్ణ షెట్కార్ అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన సందర్భంగా వారి ఇంటికి వెళ్లి మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి శనివారం పరామర్శించారు. ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయనతోపాటు మున్సిపల్ మాజీ చైర్మన్ నజీబ్, కౌన్సిలర్‌లు అభిషేక్ షత్కర్, విట్టల్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, కో ఆప్షన్ సభ్యులు ఉబెద్, అల్లాపూర్ మాజీ సర్పంచ్ ఏక్ నాథ్ తదితరులు ఉన్నారు.

కార్యకర్త మృతదేహానికి మాజీ ఎమ్మెల్యే నివాళి



నవతెలంగాణ-కల్హేర్

సిర్గాపూర్ మండలంలోని కడ్పల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త రాములు పటాన్‌చెరువు సమీపంలో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి శనివారం రాములు మృతదేహానికి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని అందించారు. ఆయనతోపాటు తాజా మాజీ జెడ్పీటీసీ నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సంజీవరావు పాటిల్, మాజీ సర్పంచ్ భూమ్ రెడ్డి, నాయకులు నాగరాజు, బాలయ్య, వంశీ తదితరులు పాల్గొన్నారు.

రమాదేవికి డాక్టరెట్



నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని బుదేరా చౌరస్తాలోని సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న రమాదేవికి డాక్టరెట్ వరించింది. 'ఎఫెక్ట్ ఆఫ్ ఎనరోబిక్ ట్రెనింగ్, సర్క్యూట్ ట్రెనింగ్ ఆన్ ఫిజికల్ ఫిట్నెస్, సైకలాజికల్, పర్ఫార్మెన్స్ అబిలిటీస్ అమంగ్ జిమాష్టిక్స్ ఆఫ్ తెలంగాణ స్టేట్ అనే అంశంపై పరిశోధన చేసినందుకు గాను ఉస్మానియా విశ్వ విద్యాలయం ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగానికి చెందిన ఆచార్య కె.డి. దీప్ల పర్యవేక్షణలో రమాదేవికి డాక్టరేట్‌ను ప్రకటించారు. కళాశాల ప్రధాన అధ్యాపకులు డా.ఏ. అర్చన, కళాశాల అధ్యాపక బృందం మరియు సిబ్బంది రమాదేవీకి అభినందనలు తెలిపారు.

సెయింట్ సెయింట్ ఆంథోనిస్ మహిళా డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి శాంతినగర్‌లోని సెయింట్ సెయింట్ ఆంథోనిస్ మహిళా డిగ్రీ కళాశాలలో నెక్సస్ నోవిసెస్ పేరుతో ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెయింట్ ఆంథోనీస్ విద్యాసంస్థల అధినేత ఈదర సాల్మన్ రెడ్డి అధ్యక్షతన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ జయ బాల్రెడ్డి, విజయ కుమార్ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ అరుణ రెడ్డి, హై స్కూల్ ప్రిన్సిపల్ కరుణాకర్ రెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జవహర్, అకాడమిక్ కౌన్సిలర్ డాక్టర్ కృష్ణకుమారి, కళాశాల ఉపన్యాసకులు సిబ్బంది పాల్గొన్నా రు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు మెమోటోలు మెడల్స్ అందజేశారు. కళాశాల మిస్ బ్యూటీ, మిస్సెస్ బోల్డ్ సెలక్షన్స్ చేశారు. ఫ్రెషర్స్ డే సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు.

లక్ష్మయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

నవతెలంగాణ-జోగిపేట



మల్టీపర్పస్ విధానం వల్ల గ్రామ పంచాయతీ వర్కర్ మన్నె లక్ష్మయ్య మృతి చెండాడని.. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని అందోల్ డివిజన్ కార్యదర్శి డి. విద్యా సాగర్ డిమాండ్ చేశారు. స్థానిక జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో లక్ష్మయ్య మృతదేహంతో శనివారం ధర్నా చేపట్టారు. గ్రామపంచాయతీ కార్మికులు రోజురోజుకు ప్రాణాలు కోల్పోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. మృతుడి కుటుంబానికి రూ. 50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధర్నాకు స్పందించిన అధికారులు ధర్నా వద్దకు వచ్చి విద్యుత్ శాఖ నుంచి రూ.5 లక్షల, పంచాయతీరాజ్ శాఖ నుంచి రూ.2 లక్షల 30 వేల ఇన్సూరెన్స్ అమలు చేస్తామని జిపి నుంచి తీర్మానం చేసి 2 లక్షల రూపాయలు ఇస్తామని ఎంపీడీవో భాస్కర్ కుమార్, ఎంపీవో అశోక్, విద్యుత్ ఏఈ శ్రీనివాస్‌లు రాతపూర్వకంగా రాసి ఇవ్వడంతో ధర్నాను విరమించారు.

బాధిత కుటుంబానికి ఎల్‌ఓసీ అందజేత



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణం 24వ వార్డుకు చెందిన షహీద బేగం అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నారు. ఆమెకు సదాశివపేట మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు కలీమ్ పటేల్ చొరవతో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ద్వారా రూ.1 లక్షల పదివేల సిఎంఆర్ఎఫ్ ఎల్ఓసిని మంజూరు చేయించారు. బాధిత కుటుంబ సభ్యులకు కలిమ్ పటేల్ ఈ ఎల్ఓసీని శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌కు, కో ఆప్షన్ సభ్యులు ఖాలీమ్ పటేల్‌కు బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

బస్సులో కూలిన చెట్టు..

తృటిలో తప్పిన ప్రమాదం

నవతెలంగాణ-న్యాల్‌కల్



మండలం వ్యాప్తంగా శనివారంమోస్తారు వర్షం కురిసింది. కాగా ఈదురు గాలులతో కూడిన వర్షం పడడం తో.. ఖలీల్‌పూర్ గ్రామ శివారులోని జహీరాబాద్-బీదర్ రోడ్డులో నారింజ వాగు సమీపంలో బస్సుపై చెట్టు విరిగి పడ్డాయి. కాగా తృటిలో ప్రమాదం తప్పింది. దాంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. బస్సుపై చెట్టు పడడంతో.. 2 గంటల పాటు రోడ్డుపై ట్రాఫిక్ నిలిచిపోయింది. జెసిబి సాయంతో ఆ చెట్లను తొలగించారు.

లాల్బాగ్ లడ్డు దక్కించుకున్న వీరేశం గౌడ్



నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని గడ్డపోతారం పరిధి అలీనగర్ గ్రామానికి చెందిన వీరేశం గౌడ్ లాల్‌బాగ్ వినాయకుడి లడ్డూను దక్కించుకున్నారు. ఈ మేరకు వేలం పాటలో ఒక లక్ష ఇరవై ఒక్క వేల రూపాయలకు స్థానిక లాల్బాగ్ వినాయకుడి లడ్డు గడ్డ పోతారం గ్రామ పంచాయతీ మాజి వార్డు మెంబర్ వీరేశం గౌడ్ కుటుంబాన్ని వరించింది.

ప్రజాప్రభుత్వంలో భాగస్వాములుగా మహనీయుల వారసులు

నవతెలంగాణ-పటాన్‌చెరు

ప్రజా ప్రభుత్వంలో మహనీయుల వారసులను భాగస్వాములుగా చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదేనని చిట్యాల ఐలమ్మ మునిమనుమరాలు శ్వేత అన్నారు. తెలంగాణ ఉక్కు మహిళ చిట్యాల ఐలమ్మ మునిమనమరాలు శ్వేత.. మహిళా కమిషన్ సభ్యురాలుగా నియమించబడడంతో.. మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ కాంగ్రెస్ పార్టీ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజును చిట్కుల్‌లో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మూడేండ్ల క్రితం చిట్కుల్ గ్రామంలో రాష్ట్రంలోనె అతిపెద్ద చిట్యాల ఐలమ్మ కాంస్య విగ్రహాన్ని ప్రతిష్టించి.. ఐలమ్మ వారసత్వాన్ని భావితరాలకు తెలిసేలా చేసిన నాయకుడు నీలం మధు అని ఆమె కొనియాడారు. ఆ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి తాను ముఖ్యఅతిథిగా హాజరై వేలాది జనం సమక్షంలో విగ్రహాన్ని తన కూతురి చేతుల మీదుగా ప్రారంభించడం తన జీవితంలో మర్చిపోలేని ఘటనన్నారు. మొదటగా విగ్రహావిష్కరణ కార్యక్రమానికి తనను ముఖ్య అతిథిగా ఆహ్వానించి ఐలమ్మ కుటుంబ వారసురాలిగా తనకు గుర్తింపును ఇచ్చారని కొనియా



డారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వంలో కోఠి మహిళా యూనివర్సిటీకి ఐలమ్మ పేరు పెట్టడంతోపాటు ఆమె మునిమనుమరాలు శ్వేతకి మహిళా కమిషన్ సభ్యురాలుగా అవకాశం ఇవ్వడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుంకరి రవీందర్, చాకలి వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, వి.నారాయణరెడ్డి, వెంకటేష్, మురళీ, ఆంజనేయులు, చాకలి సత్యా నారాయణ,చాకలి కృష్ణ,చాకలి నర్సింలు, చాకలి సురేష్, రజక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రాళ్లకత్వ క్రషర్లపై సీఎంకు ఫిర్యాదు

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని రాళ్లకత్వ గ్రామ శివారులో గల కంకర క్రషర్లను, క్వారీలను తొలగించి అనుమతులను రద్దు చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో సదరు గ్రామస్తులు శనివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆయా క్రషర్లు, క్వారీల వల్ల ఏండ్ల తరబడి తాము పడుతున్న బాధలను అక్కడ ఓ అధికారికి విన్నవించినట్టు చెప్పారు. కలెక్టర్ మొదలు తహసీల్దార్ వరకు వివిధ అధికారులకు గతంలోనే ఫిర్యాదు చేసినా.. పట్టించుకున్న పాపానపోలేదని వాపోయారు. రాళ్లకత్వ గ్రామ శివారులోని సర్వేనెంబర్ 286లో రైతులకు సంబంధించిన అసైన్డ్ భూముల్లో నూతనంగా కంకర క్వారీ, క్రషర్ల పనులు కొనసాగుతున్నాయని.. ఇప్పటికే ఇక్కడ నెలకొన్న కాలుష్యంతో విపరీతంగా ఇబ్బందులు పడుతున్నామని, అలాంటిది మళ్లీ కొత్తగా వీటి రాక వల్ల మరిన్ని



ఇబ్బందులు తప్పవన్నారు. విచ్చలవిడి బ్లాస్టింగుల వల్ల ప్రకృతి సంపద విధ్వంసం అవడంతో పాటు ప్రజారోగ్యం దెబ్బతింటున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాభిప్రాయ సేకరణలోనే క్రషర్లు వద్దంటూ అధికారుల దృష్టికి తీసుకుపోయినట్టు గుర్తు చేశారు. ఇప్పటికైనా సీఎం చొరవ తీసుకుని.. కంకర క్రషర్ల అనుమతులు రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో యువనాయకులు ఆది, రామకృష్ణ బృందం,రాళ్లకత్వ పరిసర గ్రామాల యువకులు పాల్గొన్నారు.

భారత సమ్మిళితాభివృద్ధికి మనవంతు చేయూతనిద్దాం



నవతెలంగాణ-పటాన్‌చెరు

భారతదేశం కోసం సమగ్ర విధానాలను రూపొందించి, దేశ సమ్మిళితాభివృద్ధికి మనవంతు చేయూతనిద్దామని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ ద్వైవార్షిక కొలాక్వీలో భాగంగా శనివారం 'భారతదేశం కోసం సమగ్ర విధానాలు' అనే అంశంపై ముఖాముఖి చర్చలను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో విభిన్న రంగాలకు చెందిన ప్రభుత్వ, ప్రభుత్వేతర నిపుణులు, ఉన్నతాధికారులు పాల్గొని. ఆయా అంశాలపై తనదైన శైలిలో పరిష్కార మార్గాలు చూపడంతో పాటు పలు సూచనలు చేశారు. తొలుత, ఈ కార్యక్రమాన్ని పబ్లిక్ పాలసీలో మహిళలు, ఆర్థిక రంగ భవిష్యత్తు, డిజిటల్ పాలన, వాతావరణ మార్పులు, పర్యావరణ-సామాజిక పాలన అనే అంశాలు కౌటిల్యా పబ్లిక్ పాలసీ విద్యార్థులు పత్ర సమర్పణ చేశారు. ఆ తరువాత ఆయా ప్రత్యేక అంశాలపై విడివిడి ముఖాముఖి చర్చలు (ప్యానెల్ డిస్కషన్స్) నిర్వహించారు.ఆర్థిక రంగ భవిష్యత్తుపై నిర్వహించిన చర్చలో డాక్టర్ రతిన్ రాయ్, చేజ్ ఇండియా ఉపాధ్యక్షుడు కౌశల్ మహన్, ఐఆర్ఏఎస్ పూర్వ అధికారి పర్మిలా చావలీ పాల్గొన్నారుపబ్లిక్ పాలసీలో మహిళలు అనే అంశంపై వీ వాట్ అసోసియేట్ డైరెక్టర్ శాంతలా వీగాస్, తెలంగాణ ప్రభుత్వ పూర్వ చీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్ డాక్టర్ శాంత, హెర్టీ స్కూల్ ప్రొఫెసర్ డాక్టర్ ముజాహీద్ షేక్ పాల్గొన్నారు.డిజిటల్ గవర్నెన్స్ చర్చలో రేజర్ పే ఇండియా డైరెక్టర్ శరణ్య గోపీనాథ్, డెలాయిట్ సీఐవో సుదీర్ఘ నీరుసినేని, నాస్కామ్ ఫౌండేషన్ డైరెక్టర్ విక్రమ్ పాటిల్, తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్-ఐఏఎస్ పాల్గొన్నారు. వాతావరణ మార్పులపై జరిగిన చర్చలో అశోక్ లేలాండ్ కార్పొరేట్ స్ట్రాటజీ హెడ్ అలోక్ వర్మ సంబోధి డిప్యూటీ ఉపాధ్యక్షుడు అభిషేక్ శర్మ, గ్రాంట్ థార్న్ టన్ భారత్ ఎల్ఎల్ పీ డైరెక్టర్ మోహన్ కుమార్ పాల్గొన్నారు. కౌటిల్యా స్కూల్ డీన్ సయ్యద్ అక్బరుద్దీన్, పలువురు ఆధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని ప్రత్యేక చర్చాగోష్ఠిని విజయవంతం చేశారు.

లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

మనూర్, నాగాల్‌గిద్ద, నారాయణఖేడ్ మండలాలకు సంబంధించిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆరోగ్యశ్రీ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఒకవేళ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ సేవలు లేకపోతే.. తన దృష్టికి తీసుకురావాలన్నారు. కాగా ముందుగానే సమచారం తెల్సుకుని.. ఆరోగ్య శ్రీ ఉన్న ఆసుపత్రికే వెళ్లాలన్నారు. ఒకవేళ తక్కువ ఖర్చు ఉంటే బిల్లులను సిఎంఆర్ఎఫ్ సేవల కింద పెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు, బోజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, తోహెర్ మండల కాంగ్రెస్ నాయకులు, పండరి రెడ్డి మాజీ ఎంపిటిసి, దిగాంబర్ రెడ్డి, గుండె రావు పాటిల్, బ్రహ్మనంద్ రెడ్డి,రాధ కిషన్ సెట్,లింగా రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్'పై ప్రధాని వ్యాఖ్యలు సిగ్గుచేటు

నవతెలంగాణ-పటాన్‌చెరు

కాంగ్రెస్ పార్టీని అర్బన్ నక్సల్స్ పార్టీ అంటూ ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలు సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొల్కూరి నరసింహారెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ శ్రేణులతో కలిసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మహారాష్ట్రలో జరిగిన సమావేశంలో ప్రధాని మోడీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మరియు వారి పార్టీ నాయకులు చేస్తున్న వ్యాఖ్యల వెనుక అర్బన్ నక్సలైట్లు ఉన్నారని చెప్పడం అత్యంత దుర్మార్గమన్నారు. దేశంలో పేదరికం, నిరుద్యోగం పెరిగిపోయిందని.. రైతులకు గీట్టుబాటు ధర లేక దేశవ్యాప్తంగా ఆందోళనలు జరుగుతున్నాయన్నారు. మహారాష్ట్రలో బీజేపీ మిత్రపక్షం ప్రభుత్వాన్ని ఏలుతున్నప్పటికీ ప్రతిరోజు ఒక మహారాష్ట్రలోనే ఏడుగురు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆరోపించారు. నిత్యవసర వస్తువులు ధరలు బాగా పెరిగాయని.. ప్రపంచ మార్కెట్లో క్రూడయిల్ ధర 70 డాలర్లు బ్యారెల్ ఉన్నప్పటికీ.. మన దగ్గర పెట్రోల్, డీజిల్ ధర రూ. 110 ఉన్నదన్నారు. గతంలో కాంగ్రెస్ యూపీఏ ప్రభుత్వంలో 100 డాలర్లు బ్యారెల్ ఉన్నప్పటికీ రూ.70కే లీటరు, పెట్రోల్ డీజిల్ ధర ఉండేదన్నారు. ధరల నియంత్రణలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. మోడీ ప్రభుత్వంలో రైతులకు ఎటు



వంటి గిట్టుబాటు ధర పెరగలేదన్నారు.ఈ ప్రభుత్వం తెచ్చిన కొత్త నిబంధనలతో గిరిజనులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్మికుల కార్మిక చట్టాలను పూర్తిగా తొలగించి నాలుగు కోడ్‌లుగా మార్చడానికి మోడీ ప్రభుత్వం పూనుకున్నదని విమర్శించారు. దేశంలో నిరుద్యోగం పేదరికం పెరిగిపోవడంతో ప్రతిపక్షాలను లక్ష్యంగా చేసుకొని ప్రతిపక్ష నాయకుడైన రాహుల్ గాంధీ పైన బీజేపీ దుర్మార్గపు మాటలు మాట్లాడుతున్నారన్నారు. కార్మిక రైతాంగ, ప్రజా సమస్యల పట్ల రేపు(సోమవారం) జాతీయ రహదారిపై కాంగ్రెస్ ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు యువరాజ్, ప్రకాష్, శ్రీనివాస్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

సమయానికి బస్సులు నడపాలి

డీఎం ఆఫీస్ ఎదుట విద్యార్థుల ధర్నా

నవతెలంగాణ-సంగారెడ్డి

సమయానికి బస్సులు నడపాలని పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు సందీప్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థులకు సరైన సమయంలో బస్సులు నడపడం లేదని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీడీఎస్‌యూ) ఆధ్వర్యంలో విద్యార్థులు, స్థానికులతో కలిసి స్థానిక డీఎం ఆఫీస్ వద్ద శనివారం పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. అనంతరం సందీప్ మాట్లాడుతూ.. ప్రధానంగా గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులు.. సరైన సమయంలో బస్సులు రాకపోవడంతో నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రధానంగా కొండాపూర్ మండలంలోని మల్లెపల్లి, మల్కాపూర్, గొల్లపల్లి ,గుంతపల్లి, మునిదేవునిపల్లి మీదుగా మైతాబ్‌కాన్ గూడ వరకు బస్సు ఒకటే ఉన్నదని.. దాదాపుగా 150 నుంచి 200 మంది విద్యార్థులు ఒకే బస్సు ఎక్కాల్సిన పరిస్థితి వస్తున్నదన్నారు. ప్రమాదకరంగా వారు ప్రయాణాలు చేస్తున్నాని.. ఆర్టీసీ యజమాన్యం తక్షణమే స్పందించి బస్సులను పెంచాలన్నారు. విద్యార్థుల సమయ



పాలనకు అనుగుణంగా బస్సులు నడపాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు బన్నీ ,సాత్విక, ,సిద్ధు, సాయి సురేష్, ఆకాష్, నిర్మల, పప్పీ, మల్లేశ్వరి, సిద్దేశ్వర, సాయిల్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళ్లు

నవతెలంగాణ-పటాన్‌చెరు



కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి పురస్కరించుకొని మండలంలోని చిట్కుల్‌లో గల ఎన్ఎంఆర్ కార్యాలయంలో బాపూజీ చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ.. లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర సమరయోధులు మరియు గొప్ప తెలంగాణ వాది, నిబద్ధత కలిగిన నాయకులు అని అన్నారు. స్ఫూర్తితో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.



సంగారెడ్డి : స్వాతంత్ర్య సమరయోధుడు, తొలి తెలంగాణ ఉద్యమకారుడు, సహకార సంఘాల ఉద్యమ కారుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపు వర్ధంతి సందర్భంగా సంగారెడ్డిలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర, ఉపాధ్యక్షులు సజ్జద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి అమిదిపురం మహేష్ కుమార్, సహా కార్యదర్శి పాండురంగం శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులు సాయి ఉన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని 1కే రన్

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని స్వచ్ఛత హి సేవలో భాగంగా మున్సిపల్ కమిషనర్ జే.జగ్జీవన్ ఆధ్వర్యంలో శనవారం 1కే రన్ నిర్వహించారు. ఈ రన్ అధిక సంఖ్యలో యువత పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛత, పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ మునిసిపల్ సిబ్బంది, యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఝరాసంగంలో మోస్తారు వర్షం

ఆందోళనలో అన్నదాతలు..

నవతెలంగాణ-ఝరాసంగం

మండలంతో పాటు ఎల్గోయి, బర్దిపూర్, పొట్టిపల్లి, చేలేపల్లి సిద్దాపూర్, వనంపల్లి తదితర గ్రామాలలో శనివారం ఓ మోస్తారు వర్షం కురిసింది. దాంతో మండలంలో ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు 17 మి.మీ ల వర్షపాతం నమోదైనట్టు మండల గణాంక శాఖ అధికారి వెల్లడించారు. గత వారం రోజులుగా వర్షం లేకపోవడంతో రైతులు కొంత ఉపశమనం పొందినప్పటికీ.. శుక్రవారం రాత్రి నుండి గంటల తరబడి భారీ వర్షం కురవడంతో పత్తి, సోయా, కూరగాయలు సాగు చేస్తున్న రైతులు ఆందోళన చెందుతున్నారు. పలు గ్రామాల్లో ఇప్పటికే పత్తి పొలాల్లో నీరు నిలువ చేరడంతో పత్తి, సోయా పంట



దెబ్బతిందని రైతులు వాపోతున్నారు. దెబ్బతిన్న సోయా, పత్తి పంటలకు సైతం ప్రభుత్వం నష్టపరిహారం కల్పించాలని రైతులు చర్చించుకుంటున్నారు.

మహిళా సమైక్య 20వ మహాసభ సమావేశాలు

- నా బాధ్యత పై సన్నాహక సమావేశం
- మహిళా సమైక్య మండల అధ్యక్షురాలు జ్యోతి
- తూప్రాన్ ఏపీఎం రుక్మిణి



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మండల మహిళా సమైక్య 20వ మహాసభ సమావేశాన్ని శనివారం మండల సమైక్య కార్యాలయంలో మహిళా సమైక్య మండల అధ్యక్షురాలు జ్యోతి, ఏపీఎం రుక్మిణి ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో మండల సమైక్య లావాదేవీలు, ఆర్థిక సంవత్సరం ప్రణాళిక, పోషణ అభియాన్, నా బాధ్యత అంశాలపై మాట్లాడారు. సర్వసభ్య సమావేశం ప్రతి గ్రామంలో ఉన్న మహిళ సంఘం మహిళలు మొత్తం 4229 మంది ఒకేసారి మొక్కలు నాటి వాటిని వారి యొక్క బాధ్యతగా పెంచాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య మహిళా సభ్యులు, సీసీలు, వివో అధ్యక్షులు, వివో ఏలు, మహిళలు, గ్రామ సంఘం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘం కోసం కష్టపడుతా



నవతెలంగాణ-నిజాంపేట

మున్నూరు కాపు సంఘం కోసం కష్టపడి పని చేస్తానని దేమే యాదగిరి అన్నారు. రాష్ట్ర మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి దేమే యాదగిరిని సిద్దిపేట జిల్లా మున్నూరు కాపు సంఘం బాధ్యులుగా నియామక పత్రంను పబ్లిక్ సర్వీస్ కమిషనర్ విట్టల్, జోగు రామన్న , చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను మున్నూరు కాపు సంఘం సిద్దిపేట జిల్లా బాధ్యులుగా నియమించినందుకు రాష్ట్ర మున్నూరు కాపు సంఘం సభ్యులకు పేరుపేరునా ధన్యవాదాలు అన్నారు. మున్నూరు కాపు సంఘం అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడి పని చేస్తానన్నారు. సిద్దిపేట జిల్లాలోని మున్నూరు కాపు సంఘం సభ్యులందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చి సంఘం అభివృద్ధికి పాటుపడతానన్నారు. రాష్ట్ర అపెక్స్ కౌన్సిల్ ఇచ్చే ఆదేశాలను అమలుపరుస్తూ స్థానిక పరిస్థితిని ఎప్పటికప్పుడు అపెక్స్ కౌన్సిల్కు తెలియజేస్తానన్నారు.

వంద పరుపులు పంపిణీ

- మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేసిన సంస్థ



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ పట్టణ పరిధిలోని మహాత్మ జ్యోతిబాపూలే వెల్దుర్తి పాఠశాలలో జీయంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మలాని మాట్రసిస్స్ సంస్థ వారి సహకారంతో విద్యార్థులకు 100 పరుపులను పంపిణీ చేసి సహాయ సహకారాన్ని శనివారం రోజున అందించారు.మలాని సంస్థ జి.యం కాలోనల్ అనుపం భరద్వాజ , మాట్లాడుతూ పిల్లలకు పరుపులు పంపిణీ చేసే అవకాశం కల్పించిన వరలక్ష్మి ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్తు లో మరింత సహాయసహకారం అందిస్తామని తెలిపారు. తూప్రాన్ ఎస్ఐ శివనందం మాట్లాడుతూ పిల్లలకు మౌళిక వసతులు కల్పించిన సంస్థ ప్రతినిధులను అభినందిస్తూ పిల్లల చదువుకోవాలంటే వారికి పాఠశాలలలో అన్ని సమకూర్చే విధంగా మీ సంస్థను ఆదర్శంగా తీసుకొని మరికొన్ని సంస్థలు ముందుకొస్తాయని ఆశాభావం వ్యక్తపరిచారు. మేనేజర్ వంశీకృష్ణ అసిస్టెంట్ మేనేజర్ హెచ్. ఆర్ పృథ్వీ , జిఎంఆర్ హైవేస్ ప్రాజెక్టు మేనేజర్ వెంకటరమణ , మేనేజర్ లక్ష్మణ్ రావు, ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ శ్రీనివాస్ , తూప్రాన్ ఎస్ఐ శివానందం , పాఠశాల ప్రిన్సిపల్ ,తదితరులు పాల్గొన్నారు.

ఐఐఎఫ్ఎల్ గోల్డ్ లోన్స్ ఫైనాన్స్ పునఃప్రారంభం



నవతెలంగాణ-మెదక్ టౌన్

మెదక్ జిల్లా కష్టమర్లకు ప్రజలకు అత్యవసరాల నిమిత్తం ఐఐఎఫ్ బ్యాంక్ గోల్డ్ లోన్స్ అందుబాటులో వుంటుందని ఐఐఎఫ్ ఎల్ బ్యాంక్ మేనేజర్ విజయ్ కుమార్ శనివారం ఒక్క ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లా కేంద్ర ములోని ఐఐఎఫ్ఎల్ ఆఫీస్ వుంటూదాని చెప్పారు. నూతనంగా ఐఐఎఫ్ఎల్ బ్రాంచ్ లో ఖాతాదారుల కోసం గోల్డ్ లోన్స్ ప్రారంభించామన్నారు. తక్కువ వడ్డీతో బంగారు నగలపై గోల్డ్ లోన్స్, పర్సనల్ లోన్స్, హెూమ్ లోన్స్ ఇస్తామని చెప్పారు. ఏదైనా సమాచారం కోసం మా ఆఫీస్ సెల్: 95509 36260 కాల్ చెయ్యాలని ఆయన తెలిపారు. . ఇప్పటివరకు ఎంతో మంది లబ్దిదారులకు రుణాలు తీసుకున్నరాని తెలియజేశారు. జిల్లాలో ఐఐఎఫ్ఎల్ సిబ్బంది ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సిబ్బంది స్వాతి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

నార్సింగి విద్యుత్ ఉపకేంద్రానికి సెల్‌ఫోన్ బహుకరణ



నవతెలంగాణ -పాపన్నపేట

పాపన్నపేట మండల పరిధిలోని 33/11కెవి.విద్యుత్ ఉపకేంద్రంకు శనివారం ఆర్కెల మాజీ ఎంపీటీసీ సభ్యు లు రాజు నాయక్ సెల్ ఫోన్ బహుకరిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్ స్టేషన్‌లో సెల్ ఫోన్ లేకపోవటంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని సెల్ ఫోన్ బహుకరించినట్లు పేర్కొన్నారు. సబ్ స్టేషన్ నెం: 9492079443 నెం.కు విద్యుత్ అంతరాయం ఏర్పడితే వినియోగదారులు ఫోన్ లో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆపరేటర్ ఎండి.సద్దాం హుస్సేన్,లైన్ మెన్ సాయిబు గారి సురేందర్, ఆర్టిజన్ ఎం.బాబునాయక్,ఆఫీసు అసిస్టెంట్ వడ్ల అభిషేక్ తదితరులు ఉన్నారు. సబ్ స్టేషన్ కు సెల్ ఫోన్ అందజేయడం పట్ల విద్యుత్ సిబ్బంది రాజుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయుల సమావేశం

- ఎంపీపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ పట్టణంలోని పుట్టకుట్ల ప్రాంతంలో ఉన్న మండలం ప్రాథమికోన్నత పాఠశాలలో జిల్లా విద్యాధికారి రాధాకిషన్ ఆదేశాల మేరకు ఉదయం 9 గంటలకు విద్యార్థుల తల్లితండ్రులతో ఉపాధ్యాయుల సమావేశం ప్రధానోపాధ్యాయులు పట్లోరి లక్ష్మణ్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి 56 మంది విద్యార్థుల తల్లితండ్రులు హాజరైనారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల హాజరు, విద్యార్థుల ప్రగతి, పాఠశాల అభివృద్ధి లో తల్లితండ్రుల భాగస్వామ్యం, మధ్యాహ్న భోజనం, జ్వరాల రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యార్థుల హాజరు, ప్రగతి పైన తలితండ్రుల అభిప్రాయాలపై తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు చర్చించారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు బృందం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలో ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా శనివారం పట్టణంలోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు చిన్నలింగ మల్లికార్జున్ గౌడ్, తెలంగాణ ఉద్యమ నాయకుడు గౌటి బాలేష్, బీఆర్ఎస్ పార్టీ 15వ వార్డు అధ్యక్షులు బాయికాడి ఆంజనేయులు, వెంకటేష్ ,హుస్సేన్, పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ- కొల్చారం

ఇటీవల కొల్చారం మండలం పొతంశెట్టిపల్లి వడ్డెర కాలనీకి చెందిన ముద్దంగుల దుర్గమ్మ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే.. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు, గౌడసంఘం మండల అధ్యక్షుడు నాయిని వెంకట్ గౌడ్ (గజిని) శనివారం బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ.5వేలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాలినడకన రోడ్డు దాటుతున్న దుర్గమ్మ దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించడం బాధాకరం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ఉన్నారు.

దుర్గామాత ఉత్సవ కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలో దుర్గా మాత ఉత్సవ కమిటీ 20వ వార్షికోత్సవం సందర్భంగా నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకోవడంజరిగింది. అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, ఉపాధ్యక్షుడు మాసుల కరుణాకర్, కోశాధికారిగా జీడి చంద్రకాంత్ గౌడ్,ప్రధాన కార్యదర్శి మావురం రాజు (బొట్టు)ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ముఖ్య సలహాదారులను ఎన్నుకున్నారు.

'హరీశ్‌రావు అబద్దాలు మానుకో'



నవతెలంగాణ-తొగుట

మాజీమంత్రి హరీశ్ రావు అబద్దాలు మానుకోవా లని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్కం స్వామి కోరారు. శనివారం మండలంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ గలగల పారుతున్న కళేశ్వరం నీళ్ల మల్లన్నసాగ ర్లోకి వచ్చాయనడం సిగ్గుచేటని, మీరు కట్టిన కాళేశ్వరం నుంచి ఒక్క చుక్క నీరు రావడం లేదని ఆరోపించారు. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ఎల్లంపల్లి రిజర్వాయర్ నుండే మల్లన్న సాగర్ లోకి 21 టీఎంసీల నీటిని పంపింగ్ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. హరీశ్ రావు ఇప్పటికైనా చిల్లర మాటలతో ప్రజలను మభ్యపెట్టి రెచ్చగొట్టే విధంగా మాట్లాడటం మానుకోవాలని హెచ్చరించారు. మూడు బ్యారేజీలు కొట్టుకపోయాయని, ఈ నీళ్ళు ఎక్కడి నుండి వచ్చాయని అనడం హాస్యాస్పదం గా ఉందన్నారు. మీరు నిర్మించిన మూడు బ్యారే జీలు కొట్టుకుపోయిన సంగతి ప్రపంచం మొత్తం చూసిందని గుర్తు చేశారు. గతంలో మల్లన్న సాగర్ లోకి 17 టీఎంసీల నీళ్లను నింప లేకపోయారని అన్నారు. నేడు ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ వచ్చిన తరువాత ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి 21 టీఎంసీల నీటిని నింపామని హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటి కైనా అబద్ధాలు మానుకొని ప్రజలను తప్పుదోవ పట్టించొద్దని సూచించారు. కార్యక్రమంలో సీని యర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 28న మెదక్‌లో జిల్లాస్థాయి క్రీడోత్సవాలు

- ఇందిరాగాంధీ స్టేడియం, పీఎస్ఆర్ స్టేడియంలో క్రీడాపోటీల నిర్వహణ
- మెదక్ జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి వై.దామోదర్ రెడ్డి



నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రాధాన్యతనిస్తూ ఈనెల 28వ తేదీన జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలోని ఇందిరాగాంధీ స్టేడియం, పీఎస్ఆర్ స్టేడియంలో జిల్లా స్థాయి క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు జిల్లా యువజన, కీరడల శాఖ అధికారి వై.దామోదర్ రెడ్డి తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయి యువజనోత్సవాలకు సంబంధించి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాస్థాయి ఈనెల 28న ఉదయం 10 గంటల నుంచి జిల్లా కేంద్రం మెదక్‌లోని ఇందిరా గాంధీ అవుట్ డోర్ స్టేడియంలో నిర్వహించే క్రీడలకు 15 నుంచి 28 ఏళ్లలోపు గల యువతీ యువకులకు పోటీలు నిర్వహించడం జరుగుతుందని, సాంస్కృతిక విభాగం పోటీలను ఇందిరా గాంధీ అవుట్ డోర్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు వివరించారు. క్రీడలకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. జానపద నృత్యం బృందం, జానపద నృత్యం వ్యక్తిగత, సోలో, జానపద గీతాలు బృందం, జానపద గీతాలు వ్యక్తిగత, సోలో, అలాగే... హస్తకళలు, వస్త్రం, ఆర్గో ఉత్పత్తులు, కథా రచన, పెయింటింగ్, డిక్లమేషన్,ఎల్యుకేషన్ పోటీలను స్థానిక పీఎస్ఆర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ క్రీడలు ఆయా మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించడం జరుగుతుందని, ప్రథమ స్థానంలో గెలుపొందిన ఒక జట్టును జిల్లా స్థాయిలో ఎంపిక చేసి రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు పంపడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలలో ఎంపికైన వారు 2025 జనవరి 12వ తేదీ నుంచి 2025 జనవరి 16వ తేదీ వరకు జరిగే జాతీయ స్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రీడల్లో పాల్గొనే వారి అర్హతలు జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనే యువతీ యువకులు మెదక్ జిల్లా నివాసులు అయి ఉండి వయస్సు పోటీ నిర్వహించు తేదీ నాటికీ 15 ఏండ్లు నుంచి 28 ఏండ్ల లోపు కలిగి ఉండాలని, గత మూడు సంవత్సరాల్లో నిర్వహించబడిన జాతీయ యువజన ఉత్సవాల్లో పాల్గొన్న యువతీ, యువకులు గ్రూపులు ఈ పోటీలలో పాల్గొనేందుకు అనర్హులని ఆయన వివరించారు. క్రీడల్లో అర్హులైన వారు పాల్గొనదల్చినట్లయితే మూడు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు. సామూహిక ప్రదర్శనల ఫొటోలు, జానపద నృత్యం బృందం వారు ఒక్కో బృందంలో 10 మంది ఉండాలని, ప్రదర్శనలో జానపద నృత్యలు భారతీయ సంప్రదాయానికి అనుగుణంగా ఉండాల్సిందిగా ప్రదర్శనకు 15 నిమిషాల సమయం ఉంటుందన్నారు. జానపద నృత్యం వ్యక్తిగత,సోలో లో ఒక్కో బృందంలో 5 మంది మాత్రమే పాల్గొనాలన ప్రదర్శనలో జానపద నృత్యాలు భారతీయ సంప్రదాయానికి అనుగుణంగా ఉండాలని... ప్రదర్శనకు 15 నిమిషాలు సమయం మాత్రమే ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. జానపద గీతాలు (బృందం) ఒక్కో గ్రూపులో 10 మంది మాత్రమే ఉండాలని... ప్రదర్శనలో జానపద గేయాలు భారతీయ సంప్రదాయానికి అనుగుణంగా ఉండటంతో పాటు సినిమా పాటలకు అనుమతిలేదని తెలిపారు. జానపద గీతాలు (వ్యక్తిగత/ సోలో) ఒక్కో బృందంలో 5 మంది మాత్రమే ఉండాలని.. ప్రదర్శనలో జానపద గేయాలు భారతీయ సంప్రదాయానికి అనుగుణంగా ఉండాల్సిందిగా సినిమా పాటలు అనుమతిం చబడవని తెలిపారు. దీంతో పాటు గ్రూపు విభాగాల్లో యువతీ యువకులు పాల్గొనవచ్చని వాయిద్య పరికరాలు పోటీలో పాల్గొనే కళాకారులు వెంట తీసుకురావాల్సిందిగా లైవ్ ప్రదర్శన చేసిన వారికి ప్రాధాన్యం ఉంటుందన్నారు. ఈ పోటీలలో పాల్గొనే వారికి ఉచితంగా మధ్యాహ్న భోజన సౌకర్యం ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా యువజన, క్రీడల అధికారి దామోదర్ రెడ్డి తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన కళాకారులు, యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.



ధరణి స్పెషల్ డ్రైవ్‌లో దరఖాస్తుల పరిశీలన

నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని ధరణి స్పెషల్ డ్రైవ్ లో భాగంగా తూప్రాన్ డివిజన్ పరిధిలో 23,126 దరఖాస్తులను స్వీకరించి, వాటి సమస్యలను పరిష్కరించినట్లు తూప్రాన్ డివిజన్ రెవెన్యూ డివిజన్ అధికారి జయచంద్రా రెడ్డి శనివారం తెలిపారు. వీటిలో ఎక్కువగా 12,912 దరఖాస్తులను పరిశీలించిన తర్వాత ఆమోదించి, వారి పట్టాదారు పాసు పుస్తకాలలో నమోదు చేసినట్లు తెలిపారు. 7314 దరఖాస్తులను సరైన సమాచారం లేకపోవడంతో తిరస్కరించినట్లు చెప్పారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాలతో స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం కొనసాగుతుందని, వచ్చే వారం రోజుల్లో పెండింగ్ ధరఖాస్తులన్ని పరిష్కారం చేయనున్నట్లు తెలిపారు. పెండింగ్ దరఖాస్తుదారులు ఆందోళన చెందవద్దని, ఎక్కడికి పోవాల్సిన అవసరం లేదని చెప్పారు. ధరణిపై ఏదైనా సందేహం ఉంటే భూసమస్యలపై రైతులు ప్రతి సోమవారం రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో, మండల తహసీల్దార్ కార్యాలయంలో జరిగే ప్రజావాణిలో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. తూప్రాన్ డివిజన్ కార్యాలయంలో ప్రతీ సోమవారం ఉదయం కాంగ్రెస్ 10.30 గంటల నుంచి మద్యాహ్నం 2.30 గంటల వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తామని, తూప్రాన్ డివిజన్ ప్రజలు ప్రతి ఒక్కరు ప్రజావాణి కార్యక్రమమును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు తమ యొక్క భూ సమస్యల పరిష్కారానికి సంబందిత పత్రాలతో ఆర్డీవో కార్యాలయంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేయవచ్చని తూప్రాన్ ఆర్డీవో జయచంద్రా రెడ్డి మీడియాతో తెలిపారు.

ఆదర్శంగా నిలిచిన శేరిపల్లి యువత



నవతెలంగాణ-నార్సింగి

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇల్లు కూలి రోడ్డున పడ్డ అభాగ్యురాలికి దాతల సహాయంతో శేరిపల్లి యువకులు ఇలు నిర్మించి మిగతా వారికి ఆదర్శంగా నిలిచారు. నేటి యువత మత్తు పదార్థాలు, చెడు వ్యసనాలతో పెడ దారులు తొక్కుతూ బంగారు భవిష్యత్తు ను నాశనం చేసుకుంటున్న తరుణంలో శేరిపల్లి యువకులు ఈ విధంగా సహాయ పడడం పట్ల సర్వత్రా ప్రశంశలు అందుకుంటున్నారు. మండల పరిధి గ్రామమైన శేరిపల్లిలో అయ్యవారి భాగ్యం వికలాంగురాలు, వితంతువు. ఆమె కు ఇద్దరు కుమారులు ఉండగా వారికి కూడా మానసిక వైకల్యం ఉంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కు భాగ్య ఇల్లు పూర్తిగా కూలిపోయింది. ఉండడానికి ఇల్లు లేకపోవడం తో గ్రామస్తులు అధికారులు భాగ్య కుటుంబానికి స్థానిక పాఠశాల లో నిత్యావసర, తదితర వస్తువులు అమర్చి తాత్కాలిక బస ఏర్పాటు చేసారు. ఆమె పరిస్థితి చూసి చలించిన గ్రామ యువకులు, నాయకులు దాతల సహకారంతో భాగ్య ఇంటి నిర్మాణానికి పూనుకున్నారు. యువకుడు బాలకృష్ణ గౌడ్, మెదక్ జిల్లా జంగర్ల గోవర్ధన్, నర్సింలు గౌడ్ ల ఆధ్వర్యంలో దాతల సహకారంతో భాగ్య ఇల్లు కూలిన స్థలంలో నూతన ఇంటిని ఏర్పాటు చేసి, గ్రామస్తులు, నాయకులు, దాతల సమక్షంలో భాగ్య తో గృహ ప్రవేశం జరిపించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, తమతో చేతనైనంత సహాయం ఇతరులకు అందించాలని పేర్కొన్నారు. గోవర్ధన్, నాయకులు మాట్లాడుతూ అభాగ్యురాలి ఇంటి నిర్మాణికీ సహకరించిన దాతలందరికి కృతజ్ఞతలు తెలిపారు. యువతకు, భాగ్య కు తమ సహాయ సహకారాలు ఎల్ల వేళలా ఉంటాయని, శేరిపల్లి యువకులు చేసిన పని ప్రశంసనీయమని, మిగతా వారు వీరిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. అనంతరం నార్సింగి విలేకరులు బాలకృష్ణ కు సన్మానం చేయగా, నాయకులు బాల కృష్ణ, దాత లకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నార్సింగి, చిన్న శంకరం పేట్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో 'పోషణ మాస' కార్యక్రమం





నవతెలంగాణ-నార్సింగి

మండల పరిధి గ్రామమైన వల్లభాపూర్ గ్రామం లోని అంగన్వాడీ కేంద్రం లో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించామని అంగన్వాడీ సూపర్వైజర్ సుజాత తెలిపారు. ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ శనివారం వల్లభాపూర్ లో కార్యక్రమంలో గర్భిణీలకు, బాలింతలకు, కిషోర బాల బాలికలకు పోషక విలువల ఆవశ్యకత పై అవగాహన కల్పించారు. సరైన పౌష్టికాహారం తీసుకుంటేనే తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని, తల్లులు సరైన పౌష్టికాహారం కోసం చిరుధాన్యాలు, ఆకు కూరలు, పండ్లు తీసుకోవాలని సూచించారు. తల్లి పాల విశిష్టత గురించి, బిడ్డ పెరుగుదల కుంటు పడితే కలిగే అనర్థాల గురించి వివరించారు. మండల వ్యాప్త అంగన్వాడీ కేంద్రాలలో ఈ నెల మొత్తం పోషణ మాసం నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ రేణుక, అంగన్వాడీ టీచర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-తూప్రాన్

పోతాన్ పల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో శనివారం పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, పాలిచ్చే తల్లులు ,కౌమరదశ బాలికలు ,మహిళలకు పోషకాహార, ఆహారాలు స్థానిక కూరగాయలు ,వ్యవసాయ క్షేత్ర సేకరణలపై కూరగాయలు మినుములు, ఐసిడిఎస్ సరఫరా ఆహారాన్ని కూడా తినాలని సూచించారు. గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు పౌష్టికాహారం తీసుకోవాలని,పౌష్టికంగా ఉండే ఆకుకూరలు పోషకమైనవి, చవకైనవి పాలు ఆకుకూరలు, గుడ్లు, కూరగాయలు పండ్లు, పప్పులు వంటి పౌష్టికాహారాన్ని తినాలని సూచించారు . కూరగాయలు పండ్లు శుభ్రంగా కడిగి తినాలి గర్భిణీ స్త్రీలు పోలిక్ యాసిడ్ ఐరన్ కాల్షియం ఫైబర్, విటమిన్ డి ఉన్న ఆహారాన్ని తినాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెహగల్ ఫౌండేషన్ ఉద్యోగి ఆదిలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి అశోక్,అంగన్వాడీ టీచర్లు, బాలింతలు గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సర్దుబాటు ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలి

- తపస్ సంఘం డిమాండ్



నవతెలంగాణ-చేగుంట

ప్రభుత్వం ఉపాధ్యాయుల సర్దుబాటు ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించుకోవాలని, తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్ల లక్ష్మణ్ డిమాండ్ చేశారు. చేగుంట మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో పనిచేయుచున్న ఉపాధ్యాయులను విద్యార్థుల సంఖ్య ఆధారంగా సర్దుబాటు చేయుటకు గాను కలెక్టర్లకు విద్యాశాఖ అనుమతినిచ్చిన నేపథ్యంలో అట్టి ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా వేధిస్తుందని, నిర్దిష్ట సమయంలో నిర్దేశించిన విద్యా ప్రమాణాలను, సామర్థ్యాలను విద్యార్థులకు నేర్పించడం అత్యంత కఠినంగా మారిందని, ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు లేదా ప్రతి సబ్జెక్టుకు ఒక ఉపాధ్యాయుడు ఉన్నప్పుడు మాత్రమే సరియైన విధంగా బోధనాభ్యసన జరుగుతుందని, ప్రభుత్వం యొక్క ఇలాంటిచర్యల వల్ల ఉపాధ్యాయులపై తీవ్ర ఒత్తిడి పని భారం పడుతుందని, గ్రామీణ ప్రాంతాలలో విద్యాభివృద్ధికి ఇలాంటి చర్యలు తీవ్ర విఘాతం కలిగిస్తాయని అందుకే వీటిని వ్యతిరేకిస్తున్నామని,గడిచిన 10 సంవత్సరాలలో విద్యా వ్యవస్థ తీవ్ర సమస్యలను ఎదుర్కొంటుందని నూతన ప్రభుత్వంలో ఈ సమస్యలకు కొంతైనా ఉపశమనం జరుగుతుందని భావించామని కాని తిరిగి ఈ సర్దుబాటు వల్ల సమస్య తీవ్ర రూపం దాలుస్తుందని అన్నారు. ప్రభుత్వం వెంటనే మొన్న రాసిన డీఎస్సీ ఫలితాలను విడుదల చేసి తక్షణమే ఉపాధ్యాయులను నియమించేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా ఉపాధ్యక్షుడు దేశపతి కృష్ణమూర్తి, చేగుంట నార్సింగి మండల అధ్యక్షులు రావుల వెంకటేష్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఉన్నత చదువు కోసం గురుకులాలు దోహదం

- గురుకుల పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి
- రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య



నవతెలంగాణ-మిరుదొడ్డి

విద్యార్థుల ఉన్నత చదువుల చదివి మంచి మార్గాన్ని ఎంచుకోవాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య అన్నారు. విద్యార్థులు లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. మిరుదొడ్డి మండలం అల్వాల చౌరస్తాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రఘునందన్ రావు, విద్యార్థులు గురుకులంలో నెలకొన్న పలు సమస్యలను బక్కి వెంకటయ్య దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఆయన తరగతి గదులలో ఉపాధ్యాయుల బోధనా తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తల్లిదండ్రుల ఆకాంక్షకు అనుగుణంగా విద్యార్థులు అన్ని రంగాల్లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. కష్టంతో కాకుండా ఇష్టంతో విద్యను అభ్యసించాలన్నారు. విద్యతోనే సమాజంలో సముచిత ప్రాధాన్యత దక్కుతుందన్నారు. పోటీ ప్రపంచంలో విద్యార్థులు నిలదొక్కుకునేలా గుణాత్మకమైన విద్యను అభ్యసించాలన్నారు. పదవ తరగతి వార్షిక పరీక్షల్లో 10 జీపీఏ సాధించాలన్నారు. 10 జిపిఏ సాధించిన ఒక్కో విద్యార్థికి 10 వేల చొప్పున ప్రోత్సాహక బహుమతి అందజేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ నిబంధనల మేరకు మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని ఏర్పాటు చేయాలన్నారు. పాఠశాల ఆవరణలో మొక్కను నాటి నీళ్ల పోశారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఆయన వెంట మాజీ వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంజిరెడ్డి, నాయకులు లింగం, అహ్మద్, పేరెంట్స్ కమిటీ సభ్యులు ఎద్దు నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఫ్రెషర్స్ డే ఉత్సవాలు



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ లోని ప్రభుత్వ డిగ్రీ కో ఎడ్యుకేషన్ కళాశాల ఫ్రెషర్స్ డే ఓరియం టేషన్ ప్రోగ్రాం వేడుకలను స్థానిక లక్ష్మణ్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిఖత్ అంజుమ్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ పాత, కొత్త విద్యార్థుల మధ్య స్నేహభావాన్ని పెంపొందించడంలో ఫ్రెషర్స్ డే వేడుకలు ఎంతగానో ఉపయోగపడతాయని కళాశాల వసతులు సదుపాయాలు వివరించారు. కళాశాలలోనీ ఎన్ఎస్ఎస్‌సి, ప్రాముఖ్యతను తెలిపారు. కళాశాల సీపీడీసీ మెంబర్ . టీ.లక్ష్మణ్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని కృషి చేసి వాటిని సాధించాలని సూచించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్.గణపతి రావు మాట్లాడుతూ విద్యార్థులు కళాశాలకి క్రమం తప్పకుండా హాజరై పరీక్షలలో ఉత్తమ ఫలితాలను సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిన సూర్యవర్మ



నవతెలంగాణ-సిద్దిపేట

నూతనంగా టీపీసీసీ బాధ్యతలు స్వీకరించిన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని గాంధీభవన్ లో తన చాంబర్ లో కలసి శాలువాతో సత్కరించినట్లు ఓబీసీ సెల్ అధ్యక్షులు డాక్టర్ సూర్య వర్మ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ లో పనిచేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందదానికి నిదర్శనమే మహేష్ కుమార్ గౌడ్ అని అన్నారు. రానున్న లోకల్ బాడీ ఎన్నికల్లో కష్టపడి పని చేయాలని ఆయన సూచించారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి జంగోని శ్రీనివాస గౌడ్, సిద్దిపేట జిల్లా ఓబీసీఎల్ కార్యదర్శి దిలీప్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

విద్యాబోధన దరఖాస్తులకు ఆహ్వానం

-ప్రిన్సిపల్ కె విశ్వనాథ్

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

హుస్నాబాద్ లోని ఆదర్శ పాఠశాలలో సీహెచ్ బిటి బోధించుటకు అర్హత గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపల్ కె విశ్వనాథ్ శనివారం ప్రకటనలో తెలిపారు. పీజీటీ 9 తరగతి నుంచి 12 ఇయర్ బోధించుటకు అధ్యాపకులు కావాలని తెలిపారు. ఏం ఏ ఇంగ్లీష్ , బీఈ డి, టెట్ క్వాలిఫైడ్ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈనెల 24 వరకు దరఖాస్తు చేసుకుంటే 25 తేదీన ఇంటర్వ్యూ చేస్తామన్నారు.

పాఠశాలకు వాటర్ ప్లాంట్ బహుకరణ



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం పాలమాకుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఇదే గ్రామానికి చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ మూడు లక్షల విలువ చేసే వాటర్ ప్లాంట్‌ను బహుకరించారు. పాలమాకుల గ్రామానికి చెందిన ఎల్లంకి ఉష, ఎల్లంకి అమరేందర్ రెడ్డి లు రెడ్డి ల్యాబ్ లో సైంటిస్ట్ గా పని చేస్తున్నారు. అదేవిధంగా శనివారం 50 మంది విద్యార్థులకు నోట్ బుక్స్, బ్యాగులను అందజేశారు. గ్రామస్థులు, ఉపాధ్యాయులు, మాజీ ప్రజాప్రతినిధులు వారి సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ పథక ప్రొసిడింగ్‌లు పంపిణీ



నవతెలంగాణ-సిద్ది పేట

23వ వార్డులో కౌన్సిలర్ నాయకం లక్ష్మణ్ ప్రభుత్వం చేపట్టిన రూ.500లకే గ్యాస్ పథకం లబ్ధిదారులకు ఇంటింటికి తిరుగుతూ ప్రోస్టింగ్ కాపీ అందజేయడం జరిగింది. అదేవిధంగా 37వ వార్డులో యువజన కాంగ్రెస్ నాయకులు బొమ్మల ప్రవీణ్, బొమ్మల చంద్రశేఖర్ లు ఇంటింటికి మహాలక్ష్మి పథకం అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అందిస్తున్న మహా లక్ష్మి లబ్ధిదారులకు గ్యాస్ సబ్సిడీ ప్రోసీడింగ్ కాపీలను అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ యువజన కాంగ్రెస్ నాయకులు నక్క రాకేష్, దువ్వల వంశీకృష్ణ, ముక్క బాబు, 23వ వార్డు అధ్యక్షులు అభోజి దయాకర్, వడ్డేపల్లి సూర్యనారాయణ, ఆర్ పి లావణ్య, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన వెల్లువ



నవతెలంగాణ-తొగుట

ఎస్జీఎఫ్ ఆటలలో విజయం సాధించిన విద్యార్థు లకు మండల విద్యాధికారి యాదవ రెడ్డి అభినందించారు. శనివారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 2024లో భాగంగా తొగుటల మండల స్థాయి క్రీడల్లో గుడికందుల ఉన్నత పాఠశాల విద్యార్థులు 8 షీల్డ్ లను సాధించారు. ఈ సందర్భంగా స్థానిక మండల విద్యాధికారి సత్తు యాదవ రెడ్డి ప్రత్యేకం గా పాఠశాలను సందర్శించి విద్యార్థులను అభినం దించారు. బాలికల అండర్ 14, 17 విభాగంలో నాలుగు షీల్డ్ లను, వాలీబాల్ క బడ్డి, కో కో క్రీడల్లో గెలుపొందారు. బాలుర విభాగంలో అండర్ 14, 17 లో నాలుగు కప్పులను కబడ్డీ, కోకో, వాలీబాల్ క్రీడల్లో విజయం సాధించిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. అంజిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి చేయుత

-మానవత్వం చాటుకున్న లయన్ గోలి సంతోష్



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ 15 వ వార్డ్ నిరుపేద కుటుంబానికి చెందిన సుమలత కుమారుడు సాయి నాథ్ కు లయన్స్ క్లబ్ ఆఫ్ ప్రజ్ఞా ఆధ్వర్యంలో లైన్స్ క్లబ్ రీజియన్ చైర్మెన్ గోలి సంతో ష్ సౌజన్యంతో ఒక నెలకు సరిపడా నిత్యవసర సరుకులు బియ్యం అందజేశారు. అలాగే లయన్ రాధాకృష్ణ, లయన్ పరమేశ్వర చారి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా గోలి సంతోష్ మాట్లాడుతూ మానవసేవే మాధవసేవాని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా నిరుపేద కుటుంబానికి చెందిన గుజ్జేటి సాయినాథ్ కిడ్నీలు చెడిపోయి మంచానికి పరిమితమైన విషయం తెలుసుకొని వారికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిరు సహాయం చేయడం జరిగిందని, అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ డాక్టర్ శ్రీనివాస్, పాల్గొన్నారు.

గజ్వేల్, సిద్దిపేట రైల్వే స్టేషన్‌లకు బస్సు సౌకర్యం కల్పించాలి

- తెలుగు రాష్ట్రాల లోక్‌సత్తా కన్వీనర్ బండారు రామ్మోహన్ రావు



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ,సిద్దిపేట రైల్వే స్టేషన్ లకు ప్రయాణకులు వెళ్లడానికి ఎలాంటి రవాణా సదుపాయం లేనందువల్ల ప్రయాణికులు రైల్వే సేవలను ఉపయోగించుకోలేక పోతున్నారని ప్రతిరోజు రైలు వచ్చే సమయానికి ప్రజ్ఞాపూర్ నుంచి గజ్వేల్ , సిద్దిపేట బస్టాండ్ నుంచి సిద్దిపేట రైల్వే స్టేషన్ ల వరకు బస్సు సౌకర్యం కల్పించాలని లోక్ సత్తా ఉద్యమ సంస్థ ఉభయ తెలుగు రాష్ట్రాల సమన్వయకర్త బండారు రామ్మోహన్ రావు ఆర్టీసీ రైల్వే అధికారులను కోరారు. ఈ మేరకు రైల్వే అధికారులతో పాటు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపో ,సిద్దిపేట ఆర్టీసీ డిపో మేనేజర్లకు కు ఒక విజ్ఞాపన పంపుతున్నానని ఆయన తెలిపారు. శనివారం గజ్వేల్ రైల్వేస్టేషన్లో కుటుంబ సభ్యులతో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇప్పటికైనా ప్రజ్ఞాపూర్ సిద్దిపేట ఆర్టీసీ డిపో మేనేజర్ మేనేజర్లతో సంప్రదించి రైల్వే అధికారులు రైల్వే స్టేషన్ వరకు రైలు వచ్చే సమయానికి ముందుగానే బస్సు సౌకర్యం కల్పించాల అని రామ్మోహనరావు డిమాండ్ చేశారు. సిద్దిపేటలో స్టేషన్ రావడానికి ఒక్కొక్కరికి రూ.30 నుంచి రూ.50 వరకు తీసుకుంటున్నారని ఆయన ఆవేదన వెలిబుచ్చారు.అలాగే మనోహరాబాద్ నుండి ఢిల్లీ వరకు డైరెక్ట్ గా రైల్వే సౌకర్యం కల్పించడానికి వీలవుతుందని బండారు రామ్మోహన్ రావు అన్నారు.

ఉన్నత అధికారులకు నివేదిక పంపిస్తాం

- ఆర్టీసీ డిపో మేనేజర్ పవన్




నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

గజ్వేల్ రైల్వే స్టేషన్‌కు బస్సులు నడిపే విషయంలో ఉన్నత అధికారులకు నివేదిక సమర్పిస్తామని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపో మేనేజర్ పవన్ అన్నారు. శనివారం లోక్ సత్తా ఉమ్మడి రాష్ట్ర సమన్వయకర్త బండారు రామ్మోహన్ రావు గజ్వేల్ రైల్వే స్టేషన్‌కు బస్సులు నడిపే వినతి పత్రాన్ని డిపో మేనేజర్ కి అందజేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ పవన్ తో మాట్లాడుతూ గజ్వేల్ పట్టణం నుంచి రైల్వే స్టేషన్ వరకు ప్రజలకు ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఉంచాలన్నారు. పట్టణం నుంచి రెండు కిలోమీటర్ల దూరంలో రైల్వే స్టేషన్ ఉండడం వల్ల ప్రయాణికులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఆర్టీసీ బస్సులు రైల్వే స్టేషన్ కు స్పెషల్ గా వేస్తే ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. ఆయన వినతి పత్రానికి స్పందించిన డిపో మేనేజర్ పవన్ పై అధికారులకు ఈ విషయంపై నివేదిక సమర్పిస్తామన్నారు. ప్రజల అవసరాల కోసం అధికారులతో చర్చించి సమస్య పరిష్కరించే దిశగా పనిచేస్తానన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి రమాదేవి




నవతెలంగాణ-సిద్దిపేట

ప్రజలందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన బాధ్యత అని సిద్దిపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి రమాదేవి, మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ సూచించారు. సిద్దిపేట జిల్లా కోర్టు ఆవరణలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం చేపట్టారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి తో పాటు ఇతర న్యాయమూర్తులు, న్యాయవాదులు, మున్సిపల్ సిబ్బంది కోర్టు ఆవరణను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్, హుస్నాబాద్, దుబ్బాక కోర్టు తోపాటు సిద్దిపేట కోర్టుల్లో ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధిస్తామన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో నేటి నుంచి ఒకటవ తారీఖు వరకు స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తామన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే దోమలు దరిచేరమని, దీంతో ప్రజలంతా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఇంటితోపాటు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ సభ్యులు, కోర్టు సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత

- మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి




నవతెలంగాణ-గజ్వేల్

ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మెన్ .రాజమౌళి, కమిషనర్ గోల్కొండ నరసయ్య అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని స్వచ్ఛతాహి సేవ 2024 కార్యక్రమంలో భాగంగా గజ్వేల్ పాండవుల చెరువు వద్ద అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా స్వచ్ఛత పై ప్రతిజ్ఞ చేయించి మానవహారం కూడా చేయించారు. వారు మాట్లాడుతూ పరిశుభ్రత కోసం ప్రతి వారానికి రెండు గంటలు పాటు శ్రమదానం చేయాలని, తడి పొడి చెత్తను వేరుచేసి ప్రతి వార్డులోని వచ్చే మున్సిపల్ స్వచ్ఛ వాహనానికి అందించాలని కోరారు. స్వచ్ఛతపై ప్రచారాన్ని నిర్వహించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. నీరు నిల్వ ఉన్నట్లయితే విష జ్వరాలు మలేరియా, డెంగు, లాంటి జ్వరాలు వచ్చే అవకాశం ఉంటుందని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ జక్కి ఉద్దీన్, కౌన్సిలర్లు , కోఆప్షన్ సభ్యులు, సానిటరీ ఇన్స్పెక్టర్, మున్సిపల్ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించి మళ్ళీ నీతీ మాటలు...

- కాలేశ్వరం ప్రాజెక్టుతో కోట్లు దండుకున్న కేసీఆర్ కుటుంబం
- మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్



నవతెలంగాణ-గజ్వేల్


పదేళ్లపాటు పాలించిన బీఆర్ఎస్ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించగా, హరీశ్‌రావు మళ్ళీ నీతీ మాటలు మాట్లాడుతున్నాడని, కాలేశ్వరం అవినీతి సొమ్ముతో రైతులను హరీష్ రావు రెచ్చగొడుతున్నట్లు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్ ఆరోపించారు. శనివారం ఆయన గజ్వేల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముఖ్యంగా కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పై కమిషన్ దర్యాప్తు జరుగుతుండగా, ప్రజలను ఈ అంశంపై పక్కదారి పట్టించడానికే వెళ్లినట్లు తెలిపారు. ముఖ్యంగా ముంపు గ్రామాలను నిండా ముంచిన బీఆర్ఎస్ సర్కార్, అప్పటి కలెక్టర్ వెంకట్రామిరెడ్డి, మాజీ మంత్రి హరీశ్ రావు ఎన్నో హామీలను ఇచ్చి నిర్వాసితులను ఆగం చేసినట్లు గుర్తు చేశారు. అయితే కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం భూకంప జోన్ లో నిర్మించడాన్ని కేంద్ర సంస్థ హెచ్చరించినప్పటికీ పట్టించుకోలేదని, మంది మార్బలంతో వెళ్లిన హరీశ్ రావు బృందం తుక్కాపూర్ గ్రామస్తుల నిరసనకు జవాబు చెప్పలేక పోలీసుల సహకారంతో అక్కడి నుంచి తప్పించుకున్నట్లు ఎద్దేవా చేశారు. ముఖ్యంగా ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీతో పాటు రైతులకు రూ 2 లక్షల పంట రుణమాఫీ చేయడంతో వారు జీర్ణించుకోలేకపోతుండగా, ఆ పార్టీ నేతలు కాలుకు బలపం కట్టిన పిల్లిలా తిరుగుతున్నట్లు వివరించారు.

ములుగు ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత

- ఎంఈఓకు ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యం
- తల్లిదండ్రుల మొర పట్టించుకోని అధికారులు




నవతెలంగాణ -ములుగు



సిద్దిపేట జిల్లా ,ములుగు మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉందని తల్లిదండ్రుల సమావేశంలో పాల్గొన్న ఎంఈవోను తల్లిదండ్రులు ప్రశ్నించారు. భోజన వసతులు సరిగా లేవని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. 150 మంది విద్యార్థులకు గాను నలుగురు ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారని, వారిలో ఒక ఉపాధ్యాయురాలు సెలవులలో ఉన్నదని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. రెండు నెలల నుంచి తల్లిదండ్రులు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని తెలిపారు .150 మంది విద్యార్థులు గాను 120 మంది విద్యార్థులు ఇంటి నుంచి భోజనం తీసుకుని వస్తున్నారని తల్లిదండ్రులు ఉపాధ్యాయులను నిలదీశారు. పాఠశాల లో వంట చేసేవాళ్లు తల్లిదండ్రులను బెదిరిస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ విషయమై నవతెలంగాణ విలేకరి ఎంఈవో వివరణ కోరగా ఉపాధ్యాయుల కొరత ఉన్నది వాస్తవమేనని. వంట విషయంలో ఎలాంటి సమస్య ఇప్పటివరకు తమ దృష్టికి రాలేదని . ఏదైన సమస్య ఉంటే పరిష్కారిస్తామని, ఉదయ్ భాస్కర్ రెడ్డి తెలిపారు.

పాఠశాలల సర్దుబాటు ఉపసంహరించుకోవాలి


నవతెలంగాణ-మర్కుక్



ప్రాథమిక పాఠశాలల సర్దుబాటు ఉత్తర్వుల అమలు ప్రభుత్వం వెంటనే ఉపసంహరించు కోవాలని పీఆర్టీయూ మర్కుక్ మండల అధ్యక్ష, కార్యదర్శులు రేబల్లి శ్రీనివాస్ రావు ,తుమ్మ కుమార్ లు డిమాండ్ చేశారు. శనివారం వారు మర్కుక్ లో మాట్లాడుతూ అసంబద్ధమైన సర్దుబాటు ఉత్తర్వులను మానుకోవాలన్నారు. ఉపాధ్యాయుల సర్దుబాటు కోసం జారీచేసిన మార్గదర్శకాలు ప్రాథమిక పాఠశాలల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి స్పష్టమౌతుందన్నారు. కాలం చెల్లిన 2015 నాటి రేషనలైజేషన్ నిబంధనలను అమలు చేయాలని 10 మంది విద్యార్థులకు 1 ఉపాధ్యాయుడు ,60 మంది వరకు 2 అనే నిబంధనతో ప్రాథమిక పాఠశాలలు ఏ విధంగా బలోపేతం చేయాలో అధికారులే సూచించాలన్నారు. బడుగు బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను దూరం చేసే కుట్రలో భాగంగానే ఉత్తర్వులు జారి చేశారన్నారు. ప్రభుత్వం ఈ ఉత్తర్వులు ఇవ్వడం దురదృష్టకరమన్నారు. ప్రాథమిక పాఠశాలలో సంఖ్యతో సంబంధం లేకుండా 50 లోపు విద్యార్థులున్న పాఠశాలలకు ముగ్గురు ఉపాధ్యాయులను 50 మంది నుంచి 100 వరకు ఉన్న పాఠశాలకు ఐదుగురు ఉపాధ్యాయులను కేటాయించాలని, ప్రతి పాఠశాలకు హెచ్‌ఎం పోస్టును మంజూరు చేయాలన్నారు.

రాష్ట్ర ఆటో సంఘం ఆధ్వర్యంలో నేడు ఛలో హైదరాబాద్

నవతెలంగాణ-నంగునూరు



రాష్ట్ర ఆటో సంఘం పిలుపుమేరకు ఆదివారం చలో హైదరాబాద్ ఆటో భారీ ధర్నాకు తరలి వెళ్ళాలని మండల కార్మిక సంఘం,ఆటో కార్మిక విభాగం అధ్యక్షులు గోనెపల్లి సిద్దేశ్వర్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శనివారం విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మికులకు ఇస్తానన్న హామీలు వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. నేడు చేపట్టే ధర్నా కు మండల వ్యాప్తంగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో నంగునూరు గ్రామ ఆటో కమిటీ అధ్యక్షులు బీనబోయిన మల్లేశం,మండల ఆటో కమిటీ ప్రధాన కార్యదర్శి మల్యాల మల్లేశం, సలహాదారులు వానరాశి హనుమంతు,కార్యదర్శి కోల యాదగిరి గౌడ్, మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పక్కా ప్రణాళికతో 11వ వార్డు అభివృద్ధి

- కేసీఆర్, హరీశ్‌రావు కృషితో నిధులు మంజూరు
- ప్రజలతో మమేకమవుతున్న కౌన్సిలర్ చందన రవీందర్







నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో 11 వార్డు పక్కా ప్రణాళికతో అభివృద్ధి చేపట్టారు. మున్సిపల్ కౌన్సిలర్ గంగిశెట్టి చందన రవీందర్ ఆధ్వర్యంలో నాలుగున్నర ఏళ్లుగా వార్డులో అభివృద్ధి పనులు శరవేగంగా నిర్వహించారు. రూ.కోట్లాది అభివృద్ధి పనులు జరగక మరింత అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయగా మరికొన్ని టెండర్ దశలో ఉన్నాయి. వార్డు విశాలంగా విస్తరించి ఉండటం వల్ల పరిపాలనపరంగా ఎన్ని ఇబ్బందులు వచ్చినా ప్రజలకు అందుబాటులో ఉండి కావలసిన అభివృద్ధిని చేపట్టారు. వార్డులో రూ. 90 లక్షల నిధులతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టారు. ముఖ్యంగా సీసీ రోడ్లు, మురికి కాల్వావలు నిర్మాణం చేపట్టారు. ప్రభుత్వ ఆసుపత్రి నుంచి పిడిచెడు రోడ్లో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశారు. దీంతో వార్డు శోభితంగా కనిపిస్తుంది. గత ప్రభుత్వంలో కేసీఆర్ శాసనసభ్యులుగా ఉండడంతో పాటు సీఎం గా ఉండి నిధులు మంజూరు చేయడంతో అభివృద్ధి జరిగిందని చెప్పాలి. అంతేకాకుండా మంత్రిగా పనిచేసిన సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రత్యేక దృష్టితో నిధులు మంజూరయ్యాయి.

-వార్డులో జరిగిన అభివృద్ధి.

వార్డుకు మంజూరైన నిధులతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టారు. ఇందులో భాగంగానే రూ.90 లక్షల నిధులతో వార్డులో అవసరమున్న చోట సీసీ రోడ్లు వేయించారు. స్థానికంగా శివాజీ విగ్రహం నుంచి బ్యాంకు యాదగిరి ఇంటి వరకు సీసీ రోడ్డు వేయించారు. అదేవిధంగా ఢిల్లీ వాళ్ళ హోటల్ వరకు సీసీ రోడ్డు వేయించారు. వార్డులో 200 మీటర్ల పైపులైను వేసి తాగునీరు అందించారు. ఇందుకు సంబంధించి రూ.4 లక్షలు ఖర్చు చేశారు. రూ.12 లక్షల నిధులతో మురికి కాల్వల నిర్మాణం చేపట్టారు. కాశమైన స్వామి ఇంటి నుంచి పంజాల యాద గౌడ్ ఇంటి వరకు వివిధ అభివృద్ధి పనులు చేపట్టారు. కళ్యాణ్ కార్ శ్రీనివాస్ మేకల మండి నుంచి సాయిబాబా గుడి వరకు నిర్మాణాలు చేపట్టారు. వార్డులో విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేకంగా ట్రాన్స్ఫారం ఏర్పాటు చేశారు. వార్డులో కల్వర్టుల నిర్మాణానికి రూ.4 లక్షల నిధులతో మరమ్మతులు చేపట్టారు. న్యూట్రిషన్ భవనాన్ని నిర్మాణం చేపట్టారు. హెల్త్ సెంటర్ బస్తీ వార్డులో ఏర్పాటు చేశారు. ప్రజలకు కావలసిన సౌకర్యాలను సమకూర్చారు. వార్డులో ఉన్న బీఆర్ఎస్‌కు చెందిన కార్యకర్తలు నాయకులకు ప్రమాద బీమా చెక్కులను అందించారు. అంతేగాకుండా వ్యక్తిగతంగా ఆర్థిక సాయం అందించారు. బీసీలకు 16 బంధు చెక్కులను అందించగా, బీడీ కార్మికులకు పింఛన్లు 36 వరకు వచ్చేలా చూశారు. ఎఫ్డీసీ మాజీ చైర్మెన్ వంటేరు ప్రతాపరెడ్డి అభివృద్ధి విషయంలో అండదండలు అందిస్తున్నారు. గత ప్రభుత్వంలో ఎక్కువగా నిధులు మంజూరు విషయంలో కృషి చేశారు.

-రాజకీయ నేపథ్యం..

గంగిశెట్టి రవీందర్ తొలిసారిగా మున్సిపల్ ఎన్నికల బరిలో ఆయన సతీమణి చందనను స్వతంత్ర అభ్యర్థిగా రంగంలో దించారు. గతంలో గంగిశెట్టి రవీందర్ అమ్మ లక్ష్మి టెంపుల్ డైరెక్టర్‌గా పని చేయగా ఆయన అన్న గతంలో వార్డు నెంబర్ గా పనిచేసిన రాజు ప్రస్తుతం కోఆప్షన్ సభ్యులుగా మున్సిపల్‌లో ఉన్నారు.. రవీందర్ గతంలో పత్రికా రంగంలో పనిచేసిన ఆ తర్వాత కొంత బిజినెస్ లో స్థిరపడ్డారు. గంగిశెట్టి రవీందర్ వ్యక్తిగతంగా సామాన్య ప్రజలతో మమేకమై ఉండడంతో గత ఎన్నికల్లో భారీ మెజార్టీతో తన సతీమణి గెలిపించుకున్నారు. వార్డులో ప్రజలకు కష్టసుఖాల్లో ఉండి ఆర్థిక సాయం అందించి ముందు వరుసలో ఉంటున్నారు.

-ప్రజలకు అందుబాటులో ఉంటాం.

-కౌన్సిలర్ చందన రవీందర్



ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్నాం. గత ఎన్నికల్లో అనేక పార్టీలు తమపై పోటీ చేసి ఓటమి చవిచూశాయి. ప్రజలకు కష్ట సుఖాల్లో ఉండి ఆర్థిక సాయం అందించాం. కౌన్సిలర్ అయిన తర్వాత ప్రజలు ఏ సమస్య ఉన్న తన వద్దకు వస్తే తక్షణ పరిష్కారానికి కృషి చేస్తున్నాం. తమ వ్యక్తిగతంగా డబ్బులు వెచ్చించి పనులు వార్డులో చేపట్టాం. మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు చేశాం. మరికొన్ని టెండర్ దశలో ఉన్నాయి. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ లో పెండింగ్ పనులు చాలా వరకు ఉన్నాయి. వాటికి నిధులు మంజూరు చేస్తే పూర్తయి అవకాశముంది. 11వ వార్డుల సైతం అనేక పనులు చేపట్టేందుకు నిధులు అవసరం ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేసి సహకరించాలి.

హామీల అమలులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

- సోషల్ మీడియాతో ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- స్థానిక ఎన్నికలకు సన్నద్ధం కండి.. మెజారిటీ స్థానాలు మనవే..!
- హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని, హామీల అమలులో కాలయాపన చేస్తున్న కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు తక్షణమే గద్దె దిగాలని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం పోతారు గ్రామంలోని శుభం గార్డెన్లో జరిగిన హుస్నాబాద్ నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ సోషల్ మీడియా ద్వారా కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాల తీరును ఎండగట్టి, వాస్తవాలను ప్రజలకు తెలియపరచాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని గతంలో మాదిరిగా అన్ని స్థానాలను కైవసం చేసుకునేలా ప్రతి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త కంకరబద్ధులై కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీలు ఫెయిల్యూరని, 100 రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం నేటికీ అమలు చేయకుండా తాత్సరం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ కాలేదని, గ్యాస్ రాయితీ డబ్బులు లబ్ధిదారుల అకౌంట్లో పడటం లేదని, గృహలక్ష్మి ద్వారా ఇండ్లు కట్టించే కార్యక్రమం ఊసే లేదని, ఆసరా పెన్షన్లను ఎప్పుడు పెంచుతారని, రేషన్ కార్డులు, హెల్త్ కార్డులు ఇస్తామని గొప్పలు చెప్పిన ప్రభుత్వం మలు చేయడం లేదని మండిపడ్డారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, ఇతర అంశాల మీద దృష్టి పెట్టి, స్వీయ లాభం కోసం, కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న వసూళ్ల పర్వాన్ని ప్రస్తుతం ప్రజలు వాస్తవ పరిస్థితులను గమనిస్తున్నారని అన్నారు. మోసపూరిత కాంగ్రెస్ బిజెపి పార్టీల నాయకుల మాటలు వినే పరిస్థితుల్లో ప్రజలు లేరని, తెలంగాణ అస్తిత్వం కోసమే పుట్టిన బీఆర్ఎస్ పార్టీకి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అద్భుతమైన అఖండ విజయాన్ని అందించడానికి ప్రజలు సన్నద్ధమవుతున్నారని చెప్పారు. సోషల్ మీడియా ద్వారా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, శ్రేణులు, నాయకులు ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని చైతన్యపరిచి స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీనీ గెలిపించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఆకుల రజిత, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మెన్ రాయిరెడ్డి రాజారెడ్డి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సంపన్న వర్గాల కోసం పని చేసే ప్రభుత్వాలు మాకెందుకు..?

- మా ఓట్లతో గెలిచిన పార్టీలు
- సంపన్న వర్గా ప్రయోజనాల కోసం పనిచేయడం న్యాయమా..?
- బీసీ సంక్షేమ సంఘం సిద్దిపేట జిల్లా కార్యదర్శి బొల్లమైన శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

బ్రిటిష్ పరిపాలనను తలదన్నేలా నేడు దేశంలో ఉన్నత వర్గాల మధ్య ఆర్థిక అంతరాలు తీవ్రమయ్యామని, సంపన్న వర్గ ప్రయోజనల కోసం పనిచేసే ప్రభుత్వాలు మాకెందుకని బీసీ సంక్షేమ సంఘం సిద్దిపేట జిల్లా కార్యదర్శి బొల్లమైన శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని తహసీల్దార్ శ్రవణ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వ హయంలో సంపన్నులు మరింత సంపన్నులుగా, పేదలు కడు పేదలుగా మారుతుండటం దయనీయమన్నారు. . ముమ్ముందు ఎన్నికలను రద్దుచేసి ఎమ్మెల్యే, ఎంపీ, సీట్లను వేలం వేస్తారేమోనని అనుమానం కలుగుతుందన్నారు.మా ఓట్ల తో గెలిచిన పార్టీలు సంపన్న వర్గాల ప్రయోజనాల కోసం పనిచేయడం న్యాయమేనా అని ప్రశ్నించారు. ఒక శాతం సంపన్నుల వద్ద 23శాతం దేశ ఆదాయం శ్రీకరింపబడటాన్ని చూస్తే ప్రభుత్వం అగ్రవర్ణ సంపన్నుల కోసం పనిచేసినట్లుగా స్పష్టంగా తెలుస్తోందన్నారు. నేడు దేశంలో 271 మంది బిలియానియర్లలో ఉండగా కేవలం 2023లోనే 94 మంది కొత్తగా బిలియానియర్లగా మారడం జరిగిందన్నారు. అందులో ఒక్క బీసీ, ఎస్సీ, ఎస్టీ, లేకపోవడం చూస్తే దేశంలో కొనసాగుతున్న ఆర్థిక అంతరాలను స్పష్టం చేస్తుందన్నారు. పేదవారు మరింత పేదరికంలోకి జారుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రస్తుత పరిస్థితులు దేశ భద్రత, అభివృద్ధిపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయని తెలిపారు. దేశంలో 52 శాతం జనాభా కలిగిన బీసీలు నేటికీ విద్య,ఉద్యోగ అవకాశాలను అందు కోవడంలో వెనుకబడితున్నా రని పేర్కొన్నారు. ఎన్నికల సందర్భం గా రాజకీయ పార్టీలు హామీలు ఇచ్చి ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత మాట మార్చడం సరికాదన్నారు. ప్రజాభిష్టాన్ని విమర్శిస్తే రాజకీయ పార్టీలకు గడ్డుకాలం తప్పదన్నారు. తక్షణమే బీసీలకు 50శాతం రాజకీయ రిజర్వేషన్లు పార్లమెంట్,అసెంబ్లీలో కల్పించి ప్రధాని మోడీ బీసీల పట్ల విశ్వసనీయతను నిరూపించు కోవాలన్నారు. కులగనను నిర్వహించి, చట్టసభలలో బీసీల కు రిజర్వేషన్లు కల్పించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంఘం గజ్వేల్ మండల అధ్యక్షులు వల్లపు నర్సింలు, బీసీ ఫ్రంట్ గజ్వేల్ నియోజకవర్గం ఇన్చార్జి వి.వెంకటేష్ చారి,జర్నలిస్టు యాదగిరి, రాజు, లక్ష్మణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

అభివృద్ధి పనులు శరవేగంగా పూర్తి చేయాలి

- మున్సిపల్ చైర్మెన్ నేతి చిన్న రాజమౌళి



నవతెలంగాణ-గజ్వేల్

అభివృద్ధి పనులు శరవేగంగా పూర్తి చేయాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మెన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని 18 వ వార్డులో సీసీ రోడ్లను ఆయన పరిశీలిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే బాధ్యత అందరిపై ఉందని ప్రజలు సహకరించాలని ఆయన అన్నారు. మున్సిపల్ పరిధిలోని 20 వార్డులలో అభివృద్ధి శరవేగంగా జరగాలని నిధులు మంజూరు ఆయనకు తెలిపారు. గత ప్రభుత్వంలో మంజూరు చేసిన నిధులు కొన్ని రద్దు అయినట్లు ఆయన చెప్పారు. ఆ నిధులను వెంటనే మంజూరు చేసి మిగతా పనులను పూర్తి చేయాలని ఆయన కోరారు. మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో సీసీ రోడ్లు నిర్మాణ చేపట్టేందుకు కసరత్తు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. మున్సిపల్ పరిధిలోని ప్రజలు అభివృద్ధికి సహకరించాలని చెత్త సేకరణ విషయంలో ప్రజలు ఎప్పటికప్పుడు చెత్తను తీసుకునే వాహనం వచ్చినప్పుడు అందించాలని ఆయన చెప్పారు. మున్సిపల్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని ఆయన పేర్కొన్నారు. సీజన్ వ్యాధుల పట్ల ప్రభుత్వం ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ శ్రీధర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు నేతి చిన్న సంతోష్ గుప్తా తదితరులు ఉన్నారు.

విద్యార్థి దశలో చదువు చాలా ముఖ్యం

- సోషల్ మీడియా, సినిమాలకు అట్రాక్టివ్ కావొద్దు
- జీవితాలు నాశనం చేసుకోవద్దు
- సైబర్ నేరాలు, అపరిచితుల పట్ల జాగ్రత్తగా ఉండాలి.
- గజ్వేల్ సీఐ బి.సైదా



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

విద్యార్థి దశ చాలా ముఖ్యమైనదని సోషల్ మీడియా, సినిమాలకు అట్రాక్టివ్ కావద్దని, జీవితాలు నాశనం చేసుకోవద్దని గజ్వేల్ సీఐ బి సైదా అన్నారు. శనివారం ప్రజ్ఞాపూర్ గర్ల్స్ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థినిలకు షీ-టీం ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సీఐ సైదా మాట్లాడుతూ మహిళల రక్షణకు ఉన్న చట్టాల సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించమన్నారు.ప్రతి విద్యార్థిని గుడ్ టచ్ బాడ్ టచ్, ఈవిటీజింగ్,గంజాయి ఇతర మత్తు పదార్థాలు డ్రగ్ దూరంగా ఉండాలన్నారు. సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని,అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్త వహించాలన్నారు. గ్రామాలలో ఎవరైనా అనుమానాస్పదంగా కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. షీ-టీం యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, సైబర్ నేరాల పై అవగాహన కల్పించామన్నారు. ఫోక్సో చట్టాలు, బాల్య వివాహాల పరిణామాల పై విద్యార్థులకు వివరించామన్నారు. సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుంచి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల పై విద్యార్థులతో చర్చించామన్నారు. సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల, పిల్లల రక్షణకు చట్టాల గురించి తెలియజేశామన్నారు. స్నేహిత మహిళా సెంటర్లో నిర్వహిం చే కౌన్సిలింగ్ గురించి వివరించమన్నారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశ పూర్వకంగా వెంబడించిన పోలీసులకు సమాచారం అందించాలన్నారు. వెంటనే డయల్ 100సిద్దిపేట షీ-టీమ్ వాట్సప్ నెంబర్ 8712667434 స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ 9494639498, మహిళా పోలీస్ స్టేషన్ సిద్దిపేట 8712667435 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని పేర్కొన్నారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 సైబర్ సెల్ హెల్ప్ లైన్ నెంబర్ కు ఫోన్ చేసి తెలపాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ శారద, అధ్యాపకులు, గజ్వేల్ షీటీమ్ సిబ్బంది, విద్యార్థిలు, తదితరులు పాల్గొన్నారు.

నూతన మెలకువలతో విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

టెక్ అండ్ టెక్కీ ఒప్పందంతో అధునాతన టెక్నాలజీ తో ఇందూర్ కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించే దిశగా మరో ముందడుగు వేసినట్లు ఇందూర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి పి రాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందూర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, టేక్ అండ్ టెక్కీ, హైదరాబాద్ తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నామని తెలిపారు. దీని ద్వారా ఈ కంపెనీ కాలేజీ స్టూడెంట్స్ కోసం సైబర్ సెక్యూరిటీ, ఎథికల్ హ్యాకింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్లౌడ్ కంప్యూటింగ్, బిగ్ డేటా, వివిధ లేటెస్ట్ టెక్నాలజీలలో విద్యార్థులకు అవగాహన కల్పించే దిశగా ఉంటుందన్నారు. ఫైనలియర్ బీటెక్ విద్యార్థులకు సెమినార్లు, వర్క్ షాప్లు లు నిర్వహిస్తారన్నారు. ప్లేస్మెంట్ అండ్ ట్రైనింగ్ విషయాల్లో పరస్పర అంగీకారంతో నూతన మెలకువలను విద్యార్థులకు తెలియజేస్తారన్నారు. ప్లేస్మెంట్స్ లలో ఇంటర్వ్యూస్ టిప్స్ ను కూడా విద్యార్థులకు అందించవచ్చు అన్నారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల ఉద్యోగ అవకాశాలు మెరుగుపరిచే మంచి మార్గమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఆర్ అండ్ డి – డీన్ డాక్టర్ పరశురాములు, పిఆర్ఓ బొడ్డు రఘు , టేక్ అండ్ టెక్కి, సీఈవో విజయ్ పాల్గొన్నారు.

అక్రమాలకు పాల్పడినవారిపై చర్యాలు తీసుకోవాలి



నవతెలంగాణ-కొండపాక

బదిలీలు, పదోన్నతుల్లో అక్రమాలకు పాల్పడినవారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ కనకయ్య డిమాండ్ చేశారు. కొండపాక మండల టీపీటీఎఫ్ నూతన కార్యవర్గాన్ని దుద్దెడ ఉన్నత పాఠశాలలో , కుకునూరుపల్లి మండల నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బదిలీలు, పదోన్నతుల సమయంలో జరిగిన సాంకేతిక కారణాలు సమయాభావన అవగాహన లోపంతో నష్టపోయిన ఉపాధ్యాయులు పెట్టుకున్న అప్పీళ్లను వెంటనే పరిష్కరించాలన్నారు. బదిలీ లు, పదోన్నతుల ప్రక్రియ ముగిసి 80 రోజులు గడుస్తున్నా అప్పీల్స్‌ను పరిష్కరించక పోవడమేమిటన్నారు. ఎస్జీటీ ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కల్పించాలని పదివేల పీఎస్ హెచ్‌ఎం పోస్టులు మంజూరు చేసి ఎస్జీటీ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు.

కొండపాక మండల శాఖ ఏర్పాటు

కొండపాక మండల శాఖ అధ్యక్షులుగా దుబ్బా రాములు, ప్రధాన కార్యదర్శిగా సౌధం కనకయ్య, జిల్లా కౌన్సిలర్ గా కే రామస్వామి యాదగిరి ,యాదయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనారు. టీపీటీఎఫ్ జిల్లా నాయకు లు పాల్గొన్నారు.

కుకునూరు పల్లి మండల శాఖ ఏర్పాటు

కుకునూరు పల్లి మండల అధ్యక్షులుగా కోరబోయిన రామచంద్రం, ప్రధాన కార్యదర్శిగా ఏర్పుల ఆంజనేయులు ఎన్నికయ్యారు

తెలంగాణ వాది, స్ఫూర్తి ప్రదాత కొండా లక్ష్మణ్ బాపూజీ

- మార్కెట్ కమిటీ చైర్మెన్ వంటేరు నరేందర్ రెడ్డి




నవతెలంగాణ-గజ్వేల్

మూడు తరాల ఉద్యమకారుడు , తెలంగాణవాది , స్ఫూర్తి ప్రదాత పూజ్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ వంటేరు నరేందర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మెన్ భాస్కర్ అన్నారు. శనివారం కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా గజ్వేల్ లో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు రాజారాంతో కలిసి వారు విగ్రహానికి నివాళులర్పించిన సందర్భంగా వారు మాట్లాడారు. క్విట్ ఇండియా పోరాటం, ముల్కీ ఆందోళన, తెలంగాణ ఉద్యమం తదితర వాటిలో తనదైన పాత్ర పోషించిన స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ మంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీ అని గుర్తు చేశారు. నిజాం వ్యతిరేక, తొలి, మలి దశ ఉద్యమాల్లో బాపూజీ పోరాటం స్ఫూర్తి దాయకమని అన్నారు. వెనకబడిన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన మహనీయుడని వారు కొనియాడారు. నాటి ఉద్యమ కారులకు అండగా న్యాయ సహాయం అందించారని, మలిదశ పోరాటానికి వేదికగా తన ఇల్లు జలదృశ్యాన్ని మలిచిన దీశాలని స్పష్టం చేశారు. అలాగే మూడు తరాల ఉద్యమకారుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించగా , ఆలాగే అనేక ఉద్యమాల్లో క్రియాశీలకంగా నిలచి బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే పరమావధిగా సర్వస్వం ధారబోసినట్లు చెప్పారు. అయన స్ఫూర్తితో నేటి యువత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు రాజారాం పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, పాల్గొన్నారు.

గజ్వేల్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

- బీఆర్ఎస్ పార్టీ నాయకులు బీవీ రావు



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గం లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు బీవీ రావు అన్నారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గజ్వేల్, తూప్రాన్ మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు పెండింగ్లో ఉన్నాయని వారికి నిధులు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా మరో రెండు పోలీస్ స్టేషన్లో , ఆధునిక గ్రంథాలయం, పోలీస్ క్వార్టర్లు ,తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణమండపం, నిర్మించాలని కోరారు. గజ్వేల్, జగదేపూర్, తూప్రాన్, వర్గల్, కొండపాక, కుక్కునూరు పల్లి, మర్కుక్, మనోరా బాద్ తదితర మండలాల్లో ఆర్ అండ్ బి అతిథి గృహాలు నిర్మించాలని ఆయన కోరారు. మహతి ఆడిటోరియంలో పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. గజ్వేల్ మున్సిపల్ కార్పొరేషన్ స్థాయి పెంచాలని డిమాండ్ చేశారు. మల్లన్న సాగర్ కాలనీ విలీనం అవుతున్న నేపథ్యంలో గజ్వేల్ మున్సిపల్ కార్పొరేషన్ స్థాయిని పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. గజ్వేల్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని ఆయన కోరారు.

సీఎం దృష్టికి ఉపాధ్యాయుల సమస్యలు



- సమస్యల పరిష్కారం పీఆర్టీయూ తోనే సాధ్యం
- పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు శశిధర శర్మ

నవతెలంగాణ-వర్గల్

పాఠశాలలు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారం కోసం పీఆర్టీయూ కృషి చేస్తుండగా, ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి సూచించిన వివిధ ప్రతిపాదనలకు సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా ఉన్నట్లు పీఆర్టీయూ జిల్లా శాఖ అధ్యక్షులు శశిధర శర్మ పేర్కొన్నారు. శనివారం వర్గల్ మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులుగా చంద్రశేఖర్ రెడ్డి, నర్సింహారెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, వారిని ఘనంగా సత్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రభుత్వ బడుల బలోపేతానికి సర్కార్ చర్యలు తీసుకుంటుండగా, ఉచిత విద్యుత్ నిర్ణయంతో విద్యార్థులకు మెరుగైన విద్య అందనున్నట్లు స్పష్టం చేశారు. గ్రామీణ విద్య బలోపేతానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు పీఆర్టీయూ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుండగా, పేద విద్యార్థుల అభ్యున్నతి సామాజిక బాధ్యతగా గుర్తించి పీఆర్టీయూ వారిని తీర్చిదిద్దడమే లక్ష్యంగా బాధ్యతతో వ్యవహరిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమానికి పూర్వ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి అధ్యక్షత వహించగా, అసోసియేట్ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, గజ్వేల్ శాఖ అధ్యక్షులు వేమారెడ్డి పాల్గొన్నారు.

విశిష్ట ప్రతిభ పురస్కారానికి నాగరాజు ఎంపిక

నవతెలంగాణ- దుబ్బాక



డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా తెలుగు రాష్ట్రాలకు చెందిన శాలివాహన ఉత్తమ గురువులను "శాలివాహన విశిష్ట ప్రతిభ పురస్కారాలు - 2024" పేరిట శాలివాహన చారిటబుల్ ట్రస్ట్ హైదరాబాద్ వారు సత్కరించడం జరుగుతుంది. సిద్దిపేట జిల్లా దుబ్బాక పురపాలిక పరిధిలోని లచ్చపేట మోడల్ స్కూల్ కు చెందిన పీజీటీ పొలిటికల్ సైన్స్ టీచర్ రాదారి నాగరాజు ఎంపికయ్యారు. విద్యారంగంలో అందించిన విశిష్ట సేవలు, ప్రతిభను గుర్తించి ఈనెల 22 న హైదరాబాద్ బాగ్ లింగంపల్లి లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ పురస్కారాలను అందించనున్నారు. ఈ సందర్భంగా నాగరాజును దుబ్బాక వాసులు అభినందిస్తున్నారు.

గురుకుల పాఠశాల పెండింగ్ బిల్లులు చెల్లించండి

- ఎఫ్డీసీ మాజీ చైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్



గురుకుల పాఠశాలలో ఉన్న పెండింగ్ బిల్లులు చెల్లించి సహకరించాలని ఎఫ్డీసీ మాజీ చైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. గురుకుల పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థి విద్యార్థులు నాణ్యమైన భోజనాలు సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కనీసం విద్యార్థులకు ఇవ్వాల్సిన స్కాలర్షిప్ల ఇప్పటివరకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వకపోవడం దారుణం అన్నారు. గురుకుల పాఠశాలలో చదువుకున్న విద్యార్థిని విద్యార్థులకు భోజనం పెట్టలేని పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఆయన చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 100 గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన లక్షమంది విద్యార్థులు ఒక్కొక్క విద్యార్థికి రూ.1.2లక్షలు ఖర్చు చేసి కేజీ టు పీజీ వరకు ఉచితంగా నాణ్యమైన కార్పొరేట్ విద్యను కేసీఆర్ అందించినట్లు గుర్తు చేశారు.

బీడీ స్కాలర్షిప్ దరఖాస్తు సమయం పొడిగింపు

నవతెలంగాణ -దుబ్బాక

బీడీ కార్మికుల పిల్లలకు 2024 -25 విద్యా సంవత్సరానికి గాను కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న స్కాలర్షిప్‌లను (ఉపకార వేతనాలు) పొందేందుకు గడువును ఈనెల 30 వరకు పొడిగించడం జరిగిందని దుబ్బాక బీడీ కార్మికుల డిస్పెన్సరీ మెడికల్ ఆఫీసర్ బీ.వెంకటేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 1 నుంచి 10 వ తరగతుల విద్యార్థులు (ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్) ఈనెల 30 వరకు, ఇంటర్ నుంచి వృత్తివిద్య డిగ్రీ కోర్సులవారు. (పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్) అక్టోబర్ 31 వరకు నేషనల్ స్కాలర్షిప్స్ పోర్టల్ లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. దుబ్బాక బీడీ కార్మిక డిస్పెన్సరీ పరిధిలోని బీడీ కార్మికులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మహిళలకు మహాలక్ష్మి కార్డులు అందజేత

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్



అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో మహా లక్ష్మి పథకం పకడ్బందీగా అమలు చేస్తుం దని గజ్వేల్ మండలం రిమ్మనగూడ మాజీ సర్పంచ్ వెంకట్ గౌడ్ అన్నారు. శనివారం గ్రామపంచాయతీ వద్ద మహిళలకు మహాలక్ష్మి కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద, బడుగు, బలహీన, వర్గాల కోసం పనిచేస్తుందన్నారు. ఈ స్కీమ్ ద్వారా మహిళలకు ఇప్పటికే ఉచిత బస్సు ప్రయాణం, 500 కే గ్యాస్ సిలిండర్ పథకాలను ప్రభుత్వం అమలు చేశారన్నారు. ప్రతి18 ఏళ్ల నిండిన మహిళకు ప్రతి నెలా రూ.2,500 ఆర్థిక సాయం అందిస్తామని కాంగ్రెస్ ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చిందని గుర్తుకు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు టై, బెల్టులు, డైరీల అందజేత




నవతెలంగాణ-మర్కుక్

శనివారం మండల పరిధి లోని అంగడికిష్టాపూర్ ప్రాథమి కోన్నత పాఠశాలలో చదివే 210 మంది విద్యార్థులకు దాతలు మాజీ జెడ్పీటీసీ యెంబరి రాంచంద్రం టై, బెల్టులు,ఐడీలను , మరో దాత నర్సన్నపేట మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ డైరీలను మర్కుక్ మాజీ వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డిలతో కలసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలందరికీ విద్యనందించడం మనందరి సామాజిక బాధ్యత అని, సమాజంలోని ప్రతి ఒక్కరూ చదువుకుంటేనే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. తమ పిల్లలు బాగా చదువుకుని ఎదగాలని, ప్రయోజకులు కావాలని ప్రతి తల్లి, తండ్రి కోరుకుంటారని, అలాంటి తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు పాఠశాల విద్యాభివృద్ధి లో భాగస్వాములైతే ప్రాథమిక విద్య అన్ని విధాలుగా అభివృద్ధి చెందడమే గాక విద్యా ప్రమాణాలు మెరుగవుతాయన్నారు.ఈ కార్యక్రమంలో చేబర్తి మాజీ సర్పంచ్ అశోక్, అమ్మ అదర్శ పాఠశాల చైర్మెన్ నాగమణి, మాజీ ఎస్ఎంసీ చైర్మెన్లు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులున్నారు.

పాఠశాలలను సంరక్షించుకోవాలి

నవతెలంగాణ -నంగునూరు



పాఠశాలలను సంరక్షించుకోవాలని నంగునూరు మండల విద్యాశాఖాధికారి, గ్రామ ప్రత్యేక అధికారి తగిరెడ్డి దేశి రెడ్డి అన్నారు. శనివారం నంగునూరు మండలం జేపీ తండా ప్రాథమిక పాఠశాలలో అమ్మ ఆదర్శ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన పనులు మంచినీటి సరఫరా (డ్రింకింగ్ వాటర్)కమిటీ సభ్యులు సమక్షంలో త్రాగు నీటి నల్లాలు ప్రారంభిం చారు. ప్రాథమిక పాఠశాలకు ఒక విద్యా వాలంటీరు కావాలని కోరడంతో తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవంలో గర్భిణులు,బాలింతలకు గుడ్లు, పాలు,బాలామృతం పంపిణీ చేశారు. చిన్నారులకు అక్షరభాస్యం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రం, పంచాయతీ కార్యదర్శి సతీశ్, ఉపాధ్యాయులు, గ్రామస్థులు, మహిళలు పాల్గొన్నారు.

అదుపుతప్పి చెట్టును ఢీకొట్టిన కారు

- తృటిలో తప్పిన ప్రమాదం

నవతెలంగాణ-కొండపాక




అదుపుతప్పి చెట్టుకు కారు ఢీకొట్టడంతో పెద్ద ప్రమాదం తప్పిన సంఘటన శనివారం తిమ్మారెడ్డిపల్లి శివారులో రాజీవ్ రహదారి పై జంక్షన్ సమీపంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే హైదరాబాద్ నుంచి సిద్దిపేట వైపు వెళ్తున్న కారు అతివేగంగా వెళుతూ అదుపుతప్పి తిమ్మారెడ్డిపల్లి శివారులో రాజీవ్ రహదారి పక్కన ఉన్న చెట్టు కు ఢీ కొట్టింది. దాంతో చెట్టు విరిగి రోడ్డు పక్కన నిలిచి ఉన్న కారుపై పడ్డది. చెట్టు పడటంతో కారు ధ్వంసం అయింది. తృటిలో పెద్ద ప్రమాదం తప్పింది. కారు దూసుకెళ్లి చెట్టును ఢీ కొట్టి ఆగింది. కానీ పక్కనే ఉన్న ట్రాన్స్ ఫార్మర్ కు తాకి ఉంటే పెద్ద ప్రమాదం జరిగి ఉండేది. ప్రమాదంలో ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదు.

మర్కుక్ పాఠశాల గ్రంథాలయానికి పుస్తకాలు అందజేత

- తలకోక్కుల చంద్రకళ-లక్ష్మణ్ చారిటబుల్ ట్రస్టు

నవతెలంగాణ-మర్కుక్



అక్షరమనే ఆయుధము తో ప్రపంచాన్ని జయించ వచ్చని తలకోక్కుల చంద్ర కళ- లక్ష్మణ్ చారిటబుల్ ట్రస్టు ఆధినేత తలకోక్కుల లక్ష్మణ్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన మర్కుక్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల గ్రంథాలయానికి పుస్తకాలను ట్రస్టు కార్యదర్శి తలకోక్కుల దుర్గప్రసాద్,కోశాధికారి తలకోక్కుల మధుసూదన్ ,ఎంఈవో ఉదయ భాస్కర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశంతో కలసి అందజేశారు. అక్షర జ్ఞానంతో అజ్ఞానమనే చీకటి పారదోలి సమాజంలో మంచి గుర్తింపు తెస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస రావు, కుమార్,ఉపాధ్యాయులు తదితరులున్నారు.

ఘనంగా మున్సిపల్ మాజీ చైర్మెన్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-మర్కుక్



గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి బాస్కర్ జన్మదిన వేడుకలను ఆత్మీయులు మర్కుక్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాయిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం సీట్లు పంపిణీ చేసి, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వెంకట్ రెడ్డి, జగన్,తదితరులున్నారు.

ప్రభుత్వం ఆర్టిజన్ కార్మికులందరిని కన్వెన్షన్ చేయాలి

- జేఏసీ రాష్ట్ర జాయింట్ కార్యదర్శి చంద్రా రెడ్డి

నవతెలంగాణ-సిద్దిపేట

ప్రభుత్వం వెంటనే ఆర్టిజన్ కార్మికులందరిని కన్వెన్షన్ చేయాలని జేఏసీ రాష్ట్ర జాయింట్ కార్యదర్శి చంద్రా రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శనివారం ఆర్టిజన్ కార్మికులను కన్వెన్షన్ చేయాలని సిద్దిపేట టీటీడీ కళ్యాణ మండపం లో తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కన్వెన్షన్ జేఏసీ సమావేశం గుంటుపల్లి సధాకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి టీజీయుఈఈయు సీఐటీయూ, 327, టిఆర్ వీకేఎస్ టీవీడిఏ, 1104, హెచ్ - 82 కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆర్టిజన్లను మోసం చేసిందనీ, పలు మార్లు అసెంబ్లీలో చెప్పిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాట తప్పి అటు కాంట్రాక్టు, పర్మినెంట్ కాకుండా చేసి ఆర్టిజన్లను మోసం చేసారనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టిజన్ లు చేయడానికి కూడా అనేక ఉద్యమాలు నిర్వహించామనీ అన్నారు. ఈ సమావేశానికి వచ్చిన వివిధ సంఘాల ఆర్టిజన్ ఉద్యోగులందరికీ రాష్ట్ర కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలిపారు. జేఏసీలో కలవని వివిధ సంఘాలకు కూడా ఆర్టిజన్ ల కోసం పనిచేయాలని, లేక పోతే ఆర్టిజన్ జేఏసీ బుద్ధి చెబుతుందని అన్నారు. సర్వీస్ రూల్స్ ఆర్టిజన్ కార్మికులకు వర్తింపు చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టిజన్ జేఏసీ నాయకులు పాల్గొన్నారు. ఆర్టిజన్ జేఏసీకి సీఐటీయూ సంపూర్ణ మద్దతు జిల్లా కార్యదర్శి గోపాలస్వామి తెలిపి, మాట్లాడారు. కంపెనీ ఉపాధ్యక్షులు కాటం మధు సంఘీభావం తెలిపారు. అనంతరం నూతన సిద్దిపేట జేఏసీ కమిటీ ఏర్పాటు చేశారు. జేఏసీ చైర్మెన్‌గా గుంటిపల్లి సధాకర్, కన్వీనర్‌గా నాగ భైరయ్య, కో చైర్మెన్ గా శ్రీనివాస్, కనకరాజు, కో కన్వీనర్ గా సందీప్, జాయింట్ సెక్రెటరీగా రవికుమార్, మోహన్, జైపాల్ రాథోడ్, ఆర్గనైజింగ్



సెక్రటరిగా సీతారాములు, సరిత, క్యాషియర్‌గా శ్రీనివాస్, సోషల్ మీడియా కన్వీనర్ గాదూలం యాదగిరి గౌడ్ ఎన్నికయ్యారు.

ఆర్టిజన్ కార్మికులను కన్వెన్షన్ చేయాలి...

-సీఐటీయూ జిల్లా కార్యదర్శి కాముని గోపాలస్వామి

టీటీడీ కళ్యాణమండపం లో ఏర్పాటుచేసిన తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కన్వెన్షన్ జేఏసీ సమావేశానికి మద్దతు తెలిపి, మాట్లాడుతూ ఆర్టిజన్ కార్మికులను కన్వెన్షన్ చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఆర్టిజన్లను మోసం చేసిందనీ అన్నారు. ఆర్టిజన్లకు సీఐటీయూ ఎప్పుడు మద్దతును ఇస్తుందని అన్నారు.

క్రీడలతో విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు

నవతెలంగాణ- రాయపోల్



పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు క్రీడలలో పాల్గొంటే నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని జీవితంలో వివిధ రంగాలలో అవి ఎంతో ఉపయోగపడతాయని సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం రాయపోల్ మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ఎంతో అవసరమని క్రీడల వలన శారీరక దృఢత్వంతోపాటు మానసిక ఎదుగుదల జరుగుతుందన్నారు. అలాగే క్రీడలలో పాల్గొనడం ద్వారా విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులను జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చడానికి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఖోఖో, వాలీబాల్, కబడ్డీ పోటీలను ప్రతి సంవత్సరం నిర్వహిస్తారు. ఇందులో భాగంగా శుక్రవారం, శనివారం రెండు రోజులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయపోల్ 68 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కిడా పోటీలలో గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేసి అభినందనలు తెలియజేశారు. క్రీడలను విజయవంతంగా నిర్వహించిన వ్యాయామ ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బి. నరసవ్వ, మండల నోడల్ ఆఫీసర్ ఎ.సత్యనారాయణ రెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నాగరాజు, వ్యాయామ ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

క్రీడలతో విద్యార్థుల్లో మానసిక, శారీరక దృఢత్వం









నవతెలంగాణ-మిరుదొడ్డి

విద్యతోపాటు క్రీడలు విద్యార్థికి ఎంతో ప్రాముఖ్యతమని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి, ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య అన్నారు. శనివారం మండల స్థాయి జెడ్పిహెచ్ ఎస్ పాఠశాల క్రీడాదినోత్సవ ముగింపు వేడుకకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి.ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్యతో కలిసి క్రీడాదినోత్సవ ముగింపు వేడుకకు హాజరై అక్బర్పేట భూంపల్లి మండల కేంద్రంలోని భూంపల్లి ఉన్నత పాఠశాలకు హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. క్రీడా పోటీలకు విచ్చేసిన విద్యార్థులను, ఉద్దేశించి మాట్లాడుతూ.. క్రీడలు శారీరక వికాసంతో పాటు మానసిక వికాసానికి ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. బక్కి వెంకటయ్య ఔదార్యాన్ని వారు ప్రశంసించారు. పి ఆర్‌టీయూ అక్బర్ పేట భూంపల్లి అధ్యక్ష పుధాన కార్యదర్శులు వెంకటేష్, చంద్రరెడ్డిలు ఎమ్మెల్సీని సాదరంగా ఆహ్వానించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ప్రభుదిస్, భూంపల్లి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-మర్కుక్

క్రీడలతో విద్యార్థుల్లో మానసిక, శారీరక దృఢత్వం పెరుగుతుందని ఎంఈవో ఉదయ భాస్కర్ అన్నారు. శనివారం మర్కుక్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో గత రెండు రోజుగా నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ లో గెలుపొందిన విజేతలకు దాత మీసేవా నిర్వహకులు బబ్బూరి సతీష్ గౌడ్ నేతృత్వంలో బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే ప్రతి విద్యార్థి క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. వారికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తగిన ప్రోత్సాహాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశం,పీఈటీలు మర్కుక్ మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, పీఆర్టీయూ అధ్యక్ష, కార్యదర్శులు, విద్యార్థులు, తదితరులున్నారు.

నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో గత రెండు రోజులుగా నిర్వహించినటువంటి మద్దూరు మండల స్థాయి ఎస్‌జీఎఫ్ టోర్నమెంట్ సెలక్షన్ విజయవంతంగా ముగిసినట్లు మద్దూరు మండల ఎస్‌జీఎఫ్ కార్యదర్శి మహ్మద్ ఇంతియాజుస్సేన్ శనివారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజులుగా జరిగినటువంటి ఈ క్రీడల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచి వారిని జిల్లాస్థాయిలో జరగనున్నటువంటి పోటీల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఓరల్ ఛాంపియన్షిప్ గా తెలంగాణ మోడల్ స్కూల్ మద్దూరు, రెండవ స్థానంలో జడ్.పి.హెచ్.ఎస్ రేబర్తి పాఠశాల విజేతలుగా నిలిచారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడి దామెర ప్రేమ్ కుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- సిద్దిపటరూరల్

ఓడిపోయిన గెలుపు కోసమే ప్రయత్నించాలని విజయం మీ బానిస అవుతుందని మండల విద్యాధికారి యాదవ రెడ్డి అన్నారు. శనివారం నారాయణరావుపేట జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో ఎస్‌జీఎఫ్ క్రీడల ముగింపు సమావేశంలో మండల విద్యాధికారి యాదవ రెడ్డి పాల్గొన్నారు. బాల బాలికలు అండర్ 14 ,అండర్ 17, కోకో, కబడ్డీ, వాలీబాల్ పోటీలలో నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గెలుపొందిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఓడిపోయిన క్రీడా విద్యార్థులు నిరాశ చెందకుండా విజయం కోసమే నిరంతరం శ్రమించాలని క్రీడా విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వడ్డేపల్లి నాగరాజు , ఎస్ జి ఎఫ్ నారాయణరావుపేట్ మండల సెక్రెటరీ తోట సతీష్ , ఉపాధ్యాయలు విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట

ఎస్జీఎఫ్ ఆటలలో విద్యార్థులు మంచి నైపుణ్యం కనపరిచి సత్తచాటారని ప్రధానోపాధ్యాయులు నహిమ కౌసర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. శనివారం ఎస్జీఎఫ్ మండల స్థాయి క్రీడాపోటీలు వెంకట్రావు పేట ఉన్నత పాఠశాల విద్యార్థులను గెలుపొందిన సందర్భంగా వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు రోజుల పాటు మండల స్థాయి క్రీడాపోటీలు నిర్వహించారు. కబడ్డీ సీనియర్, జూనియర్ బాయ్స్ మొదటి స్థానం, వాలీబాల్ జూనియర్ బాయ్స్ మొదటి స్థానం, కబడ్డీ జూనియర్ గర్ల్స్ ద్వితీయ స్థానం విజయం సాధించారని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు కనక య్య, ఉపాధ్యాయ బృందం గెలుపొందిన విద్యార్థు లను అభినందించారు.









నవతెలంగాణ-చేర్యాల

ఎస్‌జీఎఫ్ ఐ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా)ఆధ్వర్యంలో ఈ నెల 19న, 20 న మండల కేంద్రంలోని ప్రజెంటేషన్ పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి పోటీలలో చేర్యాల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల(బాలుర)విద్యార్థులు గెలుపొందినట్లు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ బి.అశోక్ బాబు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అండర్ 14 కోకో,అండర్ 17 కోకో, అండర్ 14 కబడ్డీ, అండర్ 17 కబడ్డీ,అండర్ 14 వాలీబాల్, అండర్ 17 వాలీబాల్ పోటీలలో గెలుపొంది మొదటి స్థానంలో నిలిచినట్లు పేర్కొన్నారు. ఈ విభాగాలలో ప్రతిభకనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. పోటీలకు సహకరించిన గురుకుల వైస్ ప్రిన్సిపాల్ ఎల్.పుల్లయ్య, ఉపాధ్యాయ బృందం, గెలుపొందిన విద్యార్థులను ప్రిన్సిపాల్ అభినందించారు. జిల్లా స్థాయి పోటీలలో ఇదే విదంగా ప్రతిభను కనబర్చాలని విద్యార్థులను ప్రిన్సిపాల్ ఆకాంక్షించారు.

నాగపురి జెడ్పీహెచ్ఎస్

ఎస్‌జీఎఫ్ఐ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా)ఆధ్వర్యంలో ఈ నెల 19న, 20 న మండల కేంద్రంలోని ప్రజెంటేషన్ పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి పోటీలలో మండల పరిధిలోని నాగపురి జెడ్పీ హెచ్ ఎస్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎలికట్టె అయిలయ్య తెలిపారు. అండర్ 17 బాలురు వాలీబాల్ రెండవ బహుమతి, ఖోఖో అండర్ 17 బాలికలు మొదటి బహుమతి, ఖోఖో అండర్ 17 బాలురు రెండవ బహుమతి సాదించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో శనివారం జరిగిన కార్యక్రమంలో పీడీ శ్రీధర్, గైడ్ టీచర్ అందె విజయ్ కుమార్ ను ప్రధానోపాధ్యాయుడు అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థుల నడవడికలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర కీలకం

- పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అయోధ్య

నవతెలంగాణ-చేర్యాల



విద్యార్థులను సన్మార్గంలో నడిపించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర కీలకమని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అయోధ్య అన్నారు. చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సమావేశంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అయోధ్య మాట్లాడుతూ విద్యార్థులను క్రమశిక్షణ మార్గంలో నడిపించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఇంటి చుట్టుపక్కల నీరు నిలవకుండా చూడాలని, డెంగ్యూ, మలేరియా ప్రబలకుండా పలు జాగ్రత్తలు తీసుకుంటూ డాక్టర్‌ను సంప్రదించాలని కోరారు. విద్యార్థులు అన్ని రంగా ల్లో ముందుండాలన్న ఉద్దేశంతో విద్యార్థులతో చిత్రలేఖనం, పుస్తక పఠన ప్రదర్శన, కథలు చెప్పడం వంటి అనేక కార్యక్రమాలు చేపిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. . ఈ సమావేశంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ తోర్ల రాజేశ్వరి,సభ్యుడు అందె అశోక్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీలకు, బాలింతలకు పోషకాహారం అందించాలి



నవతెలంగాణ-మిరుదొడ్డి

గర్భిణీలకు బాలింతలు పౌష్టిక హారం తీసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీఓ ఎల్లయ్య అన్నారు. శనివారం మిరుదొడ్డి మండల కేంద్రంలో అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు బాలింతలకు పౌష్టికాహారం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముందుగా జ్యోతి ప్రజ్వలన ద్వారా ప్రారంభించారు. .ఈ కార్యక్రమంలో గర్భిణలకు, బాలింతలకు,కిశోర బాలికలకు,పోషకాహర పదార్థాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుబ్బాక ప్రాజెక్ట్ పరిధిలోని అన్ని అంగన్వాడీ సెంటర్లలో ప్రతి లబ్ధిదారులకు పోషక ఆహారం అందిస్తూ ,వాటి విలువలపైన అవగాహన కల్పిస్తున్నారు. గర్భిణీ, బాలింతలు, పిల్లల ఎదుగుదల సంరక్షణ కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య లక్ష్మి పథకం ద్వారా పౌష్టిక ఆహారం అందిస్తూ, రక్త హీనత,బరువు లోపలకి చెక్ పెట్టేందుకు పెద్ద ఎత్తున పోషణ మాసం కార్యక్రమంలో విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామన్నారు. తల్లిపాల ప్రాముఖ్యతను వివరిస్తూ, ప్రతి నెల తల్లి,బిడ్డల బరువులు ,ఎత్తులు తూచి పోషకాహార లోపం ఉన్న పిల్లలకి,వైద్యధికారుల సూచన మేరకు అదనపు పోషక ఆహారం అందించి సాధారణ స్థితికి తేవడంలో అంగన్వాడీలు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గణేష్ రెడ్డి ,జహిరుద్దీన్ మెడికల్ ఆఫీసర్ సమీన సుల్తానా,పోషన్ అభియాన్ జిల్లా కో-ఆర్డినేటర్ వెంకటప్రసాద్, దుబ్బాక బ్లాక్ కో-ఆర్డినేటర్ శ్యాంసన్, ఐసిడిఎస్ సూపర్వైసర్ రేణుకా,హెల్త్ సూపర్వైజర్ రాజు చైతన్య, తదితరులు పాల్గొన్నారు.


నవతెలంగాణ- సిద్దిపేట

పట్టణంలోని 41వ, 42 వార్డులలోని 2, 3,4వ అంగన్వాడీ సెంటర్ ఆధ్వర్యంలో పోషణ మాస ఉత్సవాలను నిర్వహించినట్లు ఐసీడీఎస్ సూపర్వైజర్ స్వప్న తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలకు పోషకాహారం పైన వివరించినట్లు తెలిపారు. ఏఏ పదార్థాల లో ఎలాంటి విటమిన్స్ లభిస్తాయో తెలిపామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లక్ష్మి, సి ఆర్ వై ఆర్గనైజేషన్ సభ్యులు శిరీష, అంగన్వాడి టీచర్లు, తదితరులు పాల్గొన్నారు



హరీశ్‌రావును విమర్శించే స్థాయి కాంగ్రెస్ నాయకులు లేదు

- మల్లన్న సాగర్ నిర్మాణం మాజీ సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమైంది ..



నవతెలంగాణ-మిరుదొడ్డి

మల్లన్న సాగర్ రిజర్వాయర్ ను సందర్శించేందుకు వచ్చిన మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యేలను అడ్డుకోవడానికి కాంగ్రెస్ నాయకులు ప్రయత్నించడం వారి అవివేకానికి నిదర్శనమని మాజీ వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు లింగం అన్నారు. మిరుదొడ్డి మండల కేంద్రంలో బీఆర్ ఎస్ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. మల్లన్న సాగర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం అహర్నిశలు కృషి చేసిన ఘనత మాజీ మంత్రి హరీశ్ రావుదని గుర్తు చేశారు. గతంలో ప్రాజెక్టు నిర్మాణాన్ని అడ్డుకోవడానికి కోర్టులో కేసులు వేసింది మీరు కాదా అంటూ ప్రశ్నించారు. నేడు మల్లన్న సాగర్ ప్రాజెక్టులో గోదావరి నీళ్లతో నిండుకుండల కనిపించడంతో, కాంగ్రెస్ నాయకులు హరీశ్ రావు పై విమర్శలు చేస్తుండడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నాడు ప్రాజెక్టు నిర్మాణాన్ని అడ్డుకొని ,నేడు మా వల్లే ప్రాజెక్ట్ నిర్మాణం అయిందన్నట్లుగా గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ నాయకులు పలువురు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట



కాంగ్రెస్ నాయకులు చిల్లర రాజకీయాలు మాను కోవాలని మాజీ వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి హితవు పలికారు. శనివారం ప్రెస్ నోటు ద్వారా తెలిపిన సమాచారం ప్రకారం మల్లన్న సాగర్ ప్రాజెక్టు ప్రారంభిస్తున్న సమయంలో మాజీ సీఎం కేసీఆర్ గ్రామాన్ని పునర్ నిర్మాణం చేయలేదని ఆరోపించడం సమంజసం కాదన్నారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వడానికి గత టిఆర్ఎస్ ప్రభుత్వ నికి సాధ్యం కాలేదన్నారు. గతంలో బీఆర్ఎస్, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్న నాయకు అన్ని విధాల లబ్ధి పొంది రూ. 100 కు, రూ. 200కు జనాన్ని పోగు చేసి చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. మాజీ మంత్రి హరీశ్ రావును విమర్శించడం శ్రీనివాస్ రెడ్డికి తగదన్నారు. బాతు రుములలోకి నీరు వస్తుందని విమర్శిస్తున్నా మీరు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం వున్నారు కదా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, గ్రామాన్ని మార్చే పని మీరు చేయొచ్చు కదా అని సూచించారు.

బాల బాలికల సంరక్షణ మా బాధ్యత

- చైల్డ్ హెల్ప్ లైన్ ప్రతినిధి లక్ష్మణ్

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్



బాల బాలికలను సంరక్షించడం చైల్డ్ హెల్ప్ లైన్ బాధ్యత అని చైల్డ్ హెల్ప్ లైన్ ప్రతినిధి లక్ష్మణ్ అన్నారు. సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని ఇర్కోడ్ మోడల్ స్కూల్లో జరిగిన పేరెంట్ మిట్టింగ్ లో బాలల హక్కుల రక్షణ సంరక్షణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చైల్డ్ హెల్ప్ లైన్ ప్రతినిధి బాయికాడి లక్ష్మణ్ మాట్లాడుతూ విద్యార్థులకు చైల్డ్ రైట్స్ పోక్సో ఆక్ట్ ,సెల్ఫ్ అవేర్నెస్ బాల కార్మికుల చైల్డ్ మ్యారేజ్ గురించి పిల్లలకి అవగాహన కల్పించడం జరిగింది. జీరో నుంచి 18 ఏళ్ల బాల బాలికల యొక్క రక్షణ, సంరక్షణ కోసం చైల్డ్ హెల్ప్ లైన్ పనిచేస్తుందని అన్నారు .స్కూల్ డ్రాప్ అవుట్ స్టూడెంట్స్ , బాలల అబ్యూజ్ ,బాల కార్మికులను బడిలో చేర్పించడం మొదలగు కార్యక్రమలు నిర్వహిస్తామని తెలిపారు. బాలలకు ఏ సమస్య వచ్చినా చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కి కాల్ చేయాలని తెలిపారు .చైల్డ్ హెల్ప్ లైన్ 24 గంటలు అందుబాటులో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమలో కళాశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొనడం జరిగింది.

మృతురాలు కుటుంబానికి ఆర్థిక సాయం

- బీఆర్ఎస్ నాయకులు మ్యాకల కనకయ్య



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని పాములపర్తి గ్రామానికి రాజంగారి కిష్టమ్మ (68)ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. శనివారం బీఆర్ఎస్ బీసీ సెల్ మర్కుక్ మండలాధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్ , బాధిత కుటుంబ సభ్యులనుపరామర్శించి , ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, తదితరులున్నారు.

పాఠశాలకు మైక్‌సెట్‌ను అందజేసిన పూర్వ విద్యార్థులు



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం మగ్దూంపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ. 40 వేలు విలువచేసే మైక్ సెట్ ను పూర్వ విద్యార్థులు అందించారు. 2009-10 కి చెందిన విద్యార్థులు శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్, ఉపాధ్యాయ బృందానికి గిఫ్ట్ గా అందజేశారు. ఇటీవల పాఠశాలలో వారు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. కీ.శే. పాఠశాల ఉపాధ్యాయులు రామచంద్రం గుర్తింపుగా పాఠశాలకు మైక్ సెట్ ను బహుకరించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వర్గల్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడి నియామకం



నవతెలంగాణ-వర్గల్

సిద్దిపేట జిల్లా వర్గల్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడుగా వెంకటయ్య గుప్త ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. శనివారం మహాసభ సీనియర్ నాయకులు రంగయ్య గుప్త, హరినాథ్ గుప్త చేతుల మీదుగా వెంకటయ్య గుప్త కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటయ్య గుప్త మాట్లాడుతూ నా మీద నమ్మకంతో వర్గల్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గా పదవి రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు ఆర్యవైశ్య సమాజం బలోపేతం కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్గల్ మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి లక్ష్మి నర్సయ్య కోశాధికారి బచ్చు పవన్ పాల్గొన్నారు

ఉపాధ్యాయులు, విద్యార్థి తల్లిదండ్రుల సమావేశం



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని రాంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఉపాధ్యాయులు, విద్యార్థి తల్లిదండ్రుల సమావేశం నిర్వహిం చడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని అంతే కాకుండా పిల్లలను ప్రతిరోజు పాఠశాలకు వచ్చే విధంగా చూడాలని చెప్పారు. తరగతి గదుల కొరతను తీర్చడానికి తల్లిదండ్రులు సహకరిం చాలని విన్నవించారు. ఆరు ఏడు తరగతుల విద్యార్థుల ప్రతిభా పాటవ ప్రదర్శనను తల్లిదండ్రులు అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఈశ్వరయ్య, అర్జున్, శ్రీమతి సుకన్య, నరేష్, చంద్రకాంత్, కుమారస్వామి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ జెల్ల రజిత లక్ష్మణ్, మాజీ కో ఆప్షన్ మెంబర్ గౌస్ అధిక సంఖ్యలో తల్లిదండ్రులు, హాజరయ్యారు.

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళులు





నవతెలంగాణ - సిద్దిపేట

సిద్దిపేట జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు డాక్టర్ కస్తూరి సతీష్ ఆధ్వర్యంలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతిని పురస్కరించుకొని, ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు కాముని రాజేశం, సహాయ కార్యదర్శి గుండు రవితేజ, జిల్లా ఉపాధ్యక్షులు, జిల్లా పట్టణ పద్మశాలి ప్రతినిధులు పాల్గొన్నారు.

చేనేత విభాగం ఆధ్వర్యంలో

గాంధీభవన్ లో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలను చేనేత విభాగం ఆధ్వర్యంలో నిర్వహించి



నట్లు చేనేత విభాగం సెల్ చైర్మెన్ గూడూరు శ్రీనివాస్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారని తెలిపారు. చేనేతల కోసం, బడుగు, బలహీన వర్గాల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి కొండా లక్ష్మణ్ అని అన్నారు. ఆయన స్ఫూర్తితోనే తాను చేనేతల అభివృద్ధి కోసం, ఐక్యమత్యం కోసం కృషి చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత సంఘం రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక

తొలి, మలి దశ తెలంగాణ ఉద్యమకారుడు, స్వాతంత్ర సమరయోధుడు, పద్మశాలి ముద్దుబిడ్డ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 12 వ వర్ధంతి సందర్భంగా శనివారం సిద్దిపేట జిల్లా దుబ్బాక పురపాలిక కేంద్రంలోని పద్మశాలి భవన్ లో పద్మశాలి సమాజం అధ్యక్షుడు జిందం గాలయ్య ఆధ్వర్యంలో బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర



పోషించాడని ఇందుకోసం ఆయన తన పదవులను సైతం త్యాగం చేసిన మహనీయుడు లక్ష్మణ్ బాపూజీ అని గుర్తు చేశారు. లక్ష్మణ్ బాపూజీ సిద్ధాంతాలు.. ఆయన చూపిన మార్గదర్శకాలు నేటి యువతరానికి మార్గదర్శకమని అన్నారు. పద్మశాలి సమాజం కార్యవర్గ సభ్యులు, పలు పాండీల పెద్దలు, యువజన సంఘం నాయకులు ఉన్నారు.

నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంలోని పద్మశాలీ సంఘం వద్ద స్వతంత్ర్య సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ 12వ వర్ధంతి వేడుకలను పురస్కరిం చుకొని శనివారం మండల పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్గంలో ఐలూమ్ టెక్నాలజీ సెంటర్ బాపూజీ పేరు పెట్టడం అభినందనీ యమ న్నారు. ఆయన పోరాట స్ఫూర్తి నేటి యువతకు మార్గద ర్శకమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధి కారి అర్శనపల్లి జయకృష్ణ, బీసీ జనసేన రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు సురేష్, మాజీ సర్పంచ్ గొరిట్యాల లక్ష్మణ్, వెంకటరమణ, వేణు, మణేషం, బీజెపీ మండల అధ్యక్షు డు ఖమ్మం వెంకటేశం, నాయకులు, పాల్గొన్నారు.

విద్యార్థులు చదువులో రాణించాలంటే తల్లిదండ్రుల ప్రోత్సహం తప్పనిసరి

- జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి.

నవతెలంగాణ-రాయపోల్

విద్యార్థులు చదువులో రాణించాలంటే తల్లిదండ్రుల ప్రోత్సాహం, క్రమశిక్షణ



తప్పనిసరి అవసరమని జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం దౌల్తాబాద్ మండల పరిధిలోని మల్లేశం పల్లి ప్రాథమిక పాఠశాల, ఇందుప్రియాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, దౌల్తాబాద్ ఆదర్శ పాఠశాల, కేజీబీవీ పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేపట్టారు. అనంతరం శేరిపల్లి ప్రాథమికోన్నత పాఠశాల తల్లిదండ్రుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ఇంటి దగ్గర విద్యార్థుల ప్రవర్తన, చదువుపై తల్లిదండ్రులు గమనించాలన్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చే విధంగా చూడడంతో పాటు సెల్ ఫోన్, టీవీలకు దూరంగా ఉంచాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనని అన్నారు. ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. విద్యార్థులు ఇంగ్లీషులో మాట్లాడడం, చదవడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశానికి అధిక సంఖ్యలో తల్లిదండ్రులు హాజరుకావడానికి ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల విద్యార్థులను వివిధ సబ్జెక్టులలో ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల చురుకుదనాన్ని పాఠశాల ప్రగతిని ఉపాధ్యాయుల కృషిని ప్రత్యేకంగా అభినందించారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉపాధ్యాయుల కృషితో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నర్సమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్, ఉపాధ్యాయులు రవి, శ్రీనివాస్, విద్యార్థుల తల్లిదండ్రులు, సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూటీఎస్ అభివృద్ధికి పాటుపడతా..



నవతెలంగాణ-టేక్మాల్

పీఆర్‌టీయూటీఎస్ టేక్మాల్ మండల శాఖ బలోపేతానికి కృషి చేస్తానని, ఆ సంఘం అధ్యక్షులు అమిరుద్దీన్ అన్నారు. శనివారం టేక్మాల్ నూతన కార్యవర్గ సమావేశాని ఉద్దేశించి మాట్లాడారు. సర్వసభ్య సమావేశంలో 2024-26 సంవత్సరానికి పీఆర్‌టీయూటీఎస్ మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా శ్రీ ఎండి అమిరుద్దీన్ ప్రధాన కార్యదర్శిగా శ్రీ సిహెచ్ సహదేవ్ ఎన్నుకోవడం జరిగింది. నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నికకు సర్వసభ్య సమావేశానికి హాజరై మాకు సహకరించిన మండలంలోని సీనియర్ నాయకులకు, మండల, జిల్లా, రాష్ట్ర బాధ్యులకు, ప్రాథమిక సభ్యులకు, ఉపాధ్యాయులకు ముఖ్యంగా మహిళా ఉపాధ్యాయులకు, ప్రతివారికి అందరికీ పేరుపేరునా టేక్మాల్ మండల శాఖ పక్షాన హృదయపూర్వకధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారిగా అల్లాదుర్గ్ మండల శాఖ అధ్యక్షులు శ్రీ జనార్ధన్ శంకరంపేట ఆర్ మండల అధ్యక్షులు శ్రీ హరి బాబు , జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, శ్రీ సబ్బని శ్రీనివాస్, శ్రీ సుంకరి కృష్ణ, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

గణపతి దేవాలయంలో మహా అన్నదానం



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

గజ్వేల్ ప్రజ్ఞపూర్ మున్సిపాలిటీ పరిధి ప్రజ్ఞాపూర్‌లో పురాతన గణపతి దేవాలయంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం సంకష్టహర చతుర్థి సందర్భంగా గణపతి విగ్రహానికి సంకష్టహర చతుర్థి కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక అలంకర చేశారు. విశేష పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ అన్నదానం నాందాసు ఇందిర ప్రభాకర్ దంపతుల సౌజన్యంతో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలన్నారు. దక్షిణ ముఖంతో భక్తులకు దర్శనం ఇస్తున్న పురాతన గణపతి దేవాలయంలో సంకష్టహర చతుర్థి సందర్భంగా అన్నదానం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు శాంతకుమార్, విజయ లక్ష్మి, సీనియర్ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

రాములోరి ముత్యాల తలంబ్రాలు పంపిణీ



నవతెలంగాణ-దుబ్బాక,గజ్వేల్

భద్రాచల దేవస్థానం అందించిన రాములోరి ముత్యాల తలంబ్రాలను రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేసేందుకు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రానికి చెందిన "శ్రీ రామకోటి భక్త సమాజం" పూనుకుందని ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రామకోటి రామరాజు చెప్పారు. అందులో భాగంగా శనివారం దుబ్బాక పురపాలిక పరిధిలోని ధర్మాజీపేట వార్డు ప్రజలకు రాములోరి ముత్యాల తలంబ్రాలను రుషి విద్యాలయ కరస్పాండెంట్ కారంపూరి రవితో కలిసి పంపిణీ చేయడం జరిందన్నారు. ధర్మాజీపేట వాసులు భక్తితో రామయ్యాకు గోటి తలంబ్రాలను అందజేయడం సంతోషకరమని ఈ సందర్భంగా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం రామరాజును శాలువాతో సత్కరించారు.

